సంపుటం 18 సంచిక 250 రిజిస్టరు నెం. H 45 స్థాపిత 1925

గోలకొండపత్రిక

హైదరాబాదు 19-10-1960 బుధవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ.

4 పేజీలు 7 నయాపైసలు

నల్లగొండ పార్లమెంటరీ ఉపఎన్నిక: కమ్యూనిస్టుపార్టీ పోటీ చేయదట

హైద్రాబాద్, అక్టోబరు 18: నల్లగొండ రిజర్వు స్థానానికై లోక సభకు జరుగవలసిన ఉప ఎన్నికలో తమ పార్టీ అభ్యర్థిని నిలుపరాదని కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించింది. అక్టోబరు 21లోగా నామినేషన్లు వేయాల్సి ఉన్న ఈ స్థానం శ్రీ డి. రాజయ్య (కాం) మరణంవల్ల ఖాళీ అయింది. నల్లగొండజిల్లాలో యిప్పటికీ కమ్యూనిస్టుపార్టీకి మంచి బలం, ఆసరాలు ఉన్నప్పటికీ రానున్న జనరల్ ఎన్నికల దృష్ట్యా యిప్పుడీ స్థానం కోసం సంస్థాగతంగా అర్థికంగా పనిచేయడానికి పార్టీ సిద్ధపడడం లేదని ఒక ప్రకటన వెల్వడింది.

సమితిలో లుముంబా ప్రభుత్వానికి స్థానం

ఇండియా, యు. ఏ. ఆర్. ల చే ప్రతిపాదన

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 18

కాంగోలో అర్తరప్ చేయబడిన పాట్రిస్ లుముంబా ప్రభుత్వానికి సంబంధించిన ప్రతినిధివర్గానికి ఐక్యరాజ్యసమితితో స్థానం కల్పించేందుకు ఉద్దేశిస్తూ యీవేళ ఇండియా, ఐక్య అరబ్ రిపబ్లిక్ లు కలిసి ఒక ప్రతిపాదన తెచ్చాయి. ఈ ప్రతిపాదనకు యీవరకే ఘానా, గినియా, మొరాకోల బలము ఉన్నది.

ఐక్యరాజ్యసమితినుండి రష్యా వైదొలగే అవకాశం ఇప్పట్లో లేదు

కార్మిక సహకార సంఘాల పట్ల శ్రద్ధ

ప్రభుత్వపనులు అప్పజెప్పే విషయం పరిశీలిస్తామని ముఖ్యమంత్రి ప్రస్తావన

హైద్రాబాద్, అక్టో 18

చెండర్లు పిలువకుండానే ప్రభుత్వ పనులను కార్మిక సహకార సంఘాలకు అప్పగించే విషయమై ప్రభుత్వం తీవ్రంగా పరిశీలించగలదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడన్నారు.

హైద్రాబాద్‌లో కార్మిక సహకార సంఘాల సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ సంజీవయ్య నిజంగా కష్టపడిన వారికే దానివల్ల వచ్చినలాభం చెందాలనీ కాపిటలిస్టు కంట్రాక్టర్ల వంటి మధ్యశక్తులను అకస్మాత్తుగా తొలగించడం సాధ్యంకాదనీ ఏ పనైనా చేపట్టగలంత సామర్థ్యాన్ని కార్మిక సహకార సంఘాలు సాధించాలనీ అన్నారు. కార్మిక సహకార సంఘాలకు అన్ని విధాల ప్రోత్సాహమిచ్చి ప్రభుత్వం సహాయపడుతుందని పేర్కొంటూ శ్రీ సంజీవయ్య యీ సంఘాలు మొదట్లో ఎదుర్కొనవాల్సిన కష్టాలాలోచిస్తూ మరి వాటిని తప్పించి ప్రోత్సాహమివ్వడానికి ప్రభుత్వం కూడా కొంత సిద్ధపడాల్సి ఉంటుందని సామ్యవాద సమాజ నిర్మాణానికి కార్మిక సహకార సంఘాలు ఎంతగానో తోడ్పడగలవనీ అన్నారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన పి.డబ్ల్యు.డి. మంత్రి శ్రీఅల్లూరి సత్యనారాయణరాజు సహకారోద్యమానికి సామ్యవాద వ్యవస్థకు అవినాభావ సంబంధం ఉందనీ కాంగ్రెసు స్థాపించదలిచిన సామ్యవాద వ్యవస్థ సహకారోద్యమం ద్వారా మాత్రమే సాధ్యపడుతుందనీ అన్నారు. సహకారోద్యమాన్ని పటిష్టం చేయాల్సిన ఆవశ్యకతనుకూడా ఆయన పేర్కొన్నారు. గత 7 సంవత్సరాలు కార్మిక సహకార సంఘాల ఫెడరేషన్ కృషి నాయన అభినందించారు.

లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ ప్రసంగిస్తూ కార్మిక సహకార సంఘాల ప్రగతికి వాటిపట్ల అధికారులకున్న వైముఖ్యం తొలగాలన్నారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ జి. వెంకటస్వామి ప్రసంగిస్తూ ఫెడరేషన్ తరఫున గత 7 సంవత్సరాల్లో రు: 45 లక్షల విలువగల పని నిర్వహింపబడిందన్నారు. ప్రభుత్వం యీ సంఘాలకు నల్పిడిలు ఇచ్చి నష్టంనుండి కాపాడాలని సూచించారు.

శ్రీయుతులు వి. వి. రాజు, మాధవరావు అన్వారీలు కూడా ప్రసంగించారు.

బోత్, ఉట్నూరు, నిర్మల్ తాలూకాలకు మిడుతల ప్రమాదం

హైద్రాబాదు, అక్టోబరు 18

మహారాష్ట్రలోని రాజూరీ తాలూకానుండి ఆదిలాబాదు జిల్లాలో 16వ తేదీ రాత్రి ప్రవేశించిన మిడుతలదండ్లు 40 చదరపు మైళ్ళ ప్రదేశాన్ని వ్యాపించిఉన్నాయట.

ఈదండ్లు ప్రయాణంచేస్తున్న పద్ధతినిబట్టిసరిహద్దులోని బోత్, ఉట్నూరు నిర్మల్ తాలూకాలకు దెబ్బతగిలేట్లుందని హెచ్చరించబడింది. అవసర చర్యలన్నీతీసుకోడానికి సిబ్బందినిఅంతనూ వినియోగించడానికి ఉత్తర్వులివ్వబడ్డాయి.

ఇక శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో ప్రవేశించిన మిడుతలదండ్లు భీమిలిపట్నం, తీపురుపల్లి చుట్టుపట్ల కేంద్రీకరిస్తున్నాయట. ఇవి విజయనగరంవైపు ప్రవేశిస్తాయని భావించబడుతున్నది.

ఎం. పి. ల సమావేశంలో శ్రీ నెహ్రూ వివరణ

వివిధసమస్యలపై ప్రస్తావిస్తూ రెండు మూడేళ్లలో నిరాయుధీకరణ అత్యవసరమని హెచ్చరిక

న్యూఢిల్లీ, అక్టో 18

ఐక్యరాజ్య సమితిలో ఇతోధికసంఖ్యలో ఆసియా ఆఫ్రికా రాజ్యాలు చేరిన ప్రస్తుత తరుణంలో సమితి వ్యవస్థయందు కొన్ని మార్పులు అవసరమేనని అంతమాత్రాన తొందరపడి ఏమీ చేయరాదని ప్రస్తుతం సమితి తుల్య ప్రాతినిధ్యం కలిగిలేదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడన్నారు.

ఈవేళ శ్రీ నెహ్రూ వివిధ పక్షాలకు చెందిన 100 మంది ఎం.పీల సమావేశంలో 75 నిమిషాలు ప్రసంగించారు.

ఐక్యరాజ్య సమితిపై ఇటూఅటూ ఎన్ని రకాల ఒత్తిడులు సంభవించినా చలించక సమితి చాల ప్రశంసాపాత్రంగా పనిచేసిందని కూడా శ్రీ నెహ్రూ చెప్పారు. సమితి వ్యవస్థలో మార్పురాకపోతే రష్యా సమితినుండి వైదొలుగుతుందా అన్న ప్రశ్నకు శ్రీ నెహ్రూ యిప్పట్లో అలాంటి అవకాశంలేదని జవాబిచ్చారు.

నిరాయుధీకరణ సమస్య మరో రెండు మూడేళ్ళలో పరిష్కారం కాకపోతే పరిస్థితులు చాల విషమిస్తాయని కూడా ప్రధాని నెహ్రూ హెచ్చరించారు.

కాంగోను గురించి ప్రస్తావించి సాధ్యమైనంత త్వరలో కాంగో పార్లమెంటును పునరుద్ధరించాలని శ్రీ నెహ్రూ అన్నారు. కాంగో వ్యవహారంలో సమితి ఉన్నత కార్యదర్శి నిష్పాక్షికంగానే వ్యవహరించినట్లు శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

సమితిలో ఐదు రాజ్యాల తీర్మానము ఉపసంహరించుకోవలసివచ్చిన వ్యవహారాన్నిప్రస్తావించి శ్రీ నెహ్రూ యీ తీర్మానం పరస్పరం సంప్రదించుకోకుండా ప్రవేశ పెట్టబడిందన్న విమర్శ సరైనది కాదన్నారు. అన్ని విధాలా ఆలోచించి ఐదు రాజ్యాలూ తీర్మానానికి నోటీసు ఇచ్చాయనీ దీన్నిగూర్చి ఐక్, మాక్మిలన్, మెండిస్‌లు చర్చలు కూడా జరుపుకున్నారనీ నెహ్రూ తెలియచేశారు.

ఇన్నాళ్ళూ అమెరికా అనుకూల రాజ్యముగా భావించబడిన క్యూబా యిప్పుడు రష్యాకు సన్నిహితముగా మెలుగుతున్నట్లు తోచి అమెరికాలో ప్రజాభిప్రాయము తీవ్రముగా ఉందనీ లాటిన్ అమెరికాలోకూడా ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణం ఏర్పడుతున్నదనీ శ్రీ నెహ్రూ తన ప్రసంగములో ప్రస్తావించారు.

శ్రీనెహ్రూ హర్షం

ఇండియా మరి 28 రాజ్యాలు కలిసి ప్రపంచ ఉద్రిక్త తల తగ్గింపును ఉద్దేశిస్తూ తెచ్చిన తీర్మానము సమితిలో ఏకగ్రీవముగా ఆమోదించబడడము పట్ల శ్రీ నెహ్రూ హర్షం వెల్లడించి దీనివల్ల ప్రశాంత వాతావరణమేర్పడి ప్రపంచసమస్యలు మరింత విపులముగా పరిశీలించే అవకాశం లభించగలదని ఆశించారు ఎం. పి. ల సమావేశంలో ప్రసంగించడానికి పోతున్న నెహ్రూను విలేఖరులు చుట్టు ముట్టగా ఆయన యీవిషయం తెలిపి సమావేశ మందిరంలోకి వెళ్ళిపోయారు.

తీర్మానం స్పష్టంగా నిర్దిష్టంగా లేకపోయినా దాన్ని ఆమోదించడము ద్వారా ఉద్రిక్తతల సడలింపునకై పరస్పరావగాహన పెంపొందింపునకై సమితికిగల ఆతురత వ్యక్తమైందని నెహ్రూ వ్యాఖ్యానించారు

పారిశ్రామిక వివాదం

గుంటూరు, అక్టోబరు 18

ఎ పి ఐ 2221వ నెంబరు బస్సు యజమానులకూ, పనివారలకు మధ్య అయిదుగురు పనివారల తొలగింపు విషయములో ఏర్పడిన పారిశ్రామిక వివాదము పరిష్కారం నిమిత్తము గుంటూరులోని కార్మిక వివాదాల న్యాయస్థానానికి నివేదింపబడింది.

సంపూర్ణానంద్ రాజీనామాచేస్తే కొత్త నాయకుని ఎన్నిక

రాజీనామానుగూర్చినిర్ణయించుకొనే బాధ్యత ఆయనకే ఇస్తూ పార్లమెంటరీబోర్డు తీర్మానం

న్యూఢిల్లీ, అక్టోబరు 18

ముఖ్యమంత్రి పదవికి డా॥ సంపూర్ణానంద్ రాజీనామాచేస్తే కొత్తనాయకుని ఎన్నుకోవలసిందిగా యు. పి. శాసనసభా కాంగ్రెసుపార్టీని కోరుతూ ఈరాత్రి కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డు తీర్మానించింది.

యు. పి. వ్యవహారాలపై బోర్డువారు 2 న్నర గంటలు చర్చలు జరిపారు. రాజీనామాకు అనుమతినివ్వాలిందిగా హైకమాండుకు శ్రీసంపూర్ణానంద్ వ్రాసిన లేఖపై రాజీనామా చెయ్యాలా వద్దా అన్న నిర్ణయము తీసుకోడం శ్రీసంపూర్ణానంద్‌కే విడువబడింది.

ఇదే సంపూర్ణానంద్ రాజీనామాకు హైకమాండు అనుమతి నివ్వడంవంటిదేనని ముఖ్యమంత్రి కావడానికి ఇప్పుడు యు.పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ సి. బి. గుప్తను హైకమాండు ప్రతిపాదిస్తున్నదనీ అభిజ్ఞులు తెలిపారు

న్యాయమూర్తి శ్రీగంటి చంద్రశేఖర శాస్త్రి ప్రమాణ స్వీకారం

హైద్రాబాద్, అక్టో 18

శ్రీ గంటి చంద్రశేఖరశాస్త్రి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా నేడు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి ఆయనచే పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు.

శ్రీ శాస్త్రి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా నియమించబడినారు. ఆయన తొమ్మిదవ కోర్టులో కూర్చొని కేసులువిన్నారు.

కొత్త న్యాయమూర్తులు శ్రీ ఎం. ఎస్. రామచంద్రరావు, శ్రీ చంద్రశేఖరశాస్త్రి అడ్వొకేట్లసంఘకార్యాలయాన్ని సందర్శించారు. సంఘాధ్యక్షుడు శ్రీ వినాయకరావు వైద్య పూలమాలలువేసి వారికి స్వాగతం చెప్పారు.

పబ్లిక్ వర్క్సుశాఖ ఉద్యోగుల అలవెన్సులు

కార్మికమంత్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పరిశీలన

హైద్రాబాద్, అక్టో 18

పబ్లిక్ వర్క్సుశాఖలోని వర్క్ఛార్జిడ్ విభాగానికి పే కమిటీ నివేదిక ప్రకారం కరువుభత్యాన్ని యిచ్చే ప్రశ్నను పరిశీలించడానికి నిన్న కార్మికమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి అధ్యక్షతలో ఒకసమావేశం జరిగింది. ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ ఇంజనీర్ శ్రీ వెంకటకృష్ణ అయ్యర్, పబ్లిక్ వర్క్సుశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. ప్రసాద్, కార్మికకమీషనర్ శ్రీగురుస్వామి ప్రభృతులు హాజరయినారు. ఐ. ఎన్. టి. యు. సి. ఆంధ్రశాఖాధ్యక్షుడు శ్రీ వి. జగన్నాథరావు చర్చను ప్రారంభించారు.

వర్క్షాపులలోని సూపర్వయిజరీ సిబ్బంది వర్గీకరణ విషయంలోనూ, లాస్కర్లు, ఇరిగేషన్ మేస్త్రీలు, హెడ్ కూలీల విషయమై కొన్ని ప్రతిపాదనలు కల్పించబడినవని ఐ. ఎన్. టి. యు. సి. ప్రతినిధి ఒకరు అన్నారు.

ప్రాజక్టులు, రోడ్లు, భవనాలు తదితర పనులలోని కార్మికుల విషయమై ప్రభుత్వం చీఫ్ ఇంజనీర్ల అభిప్రాయాలకు వ్రాసింది.

గవర్నరు శ్రీ సచార్ ఢిల్లీ ప్రయాణం

హైద్రాబాద్, అక్టో 18

రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ సతీసమేతంగా నవంబరు 6 వ తేదీన విమానంలో బయలుదేరి ఢిల్లీ వెళ్ళనున్నారు. వారుఅచ్చట రాష్ట్రపతి భవనంలో 9 వ తేదీవరకు ఉండి తర్వాత 10 వ తేదీన న్యూఢిల్లీలోని 12 వ నెంబరు ఫ్రెండ్సు కాలనీలో 17 వ తేదీవరకు ఉండి తర్వాత చండీగర్ వెళ్ళగలరు. మరల నగరానికి నవంబరు 23 వ తేదీన విమానములో రాగలరు.

రైల్వేలు-పరిశ్రమల ఇబ్బందులు పరస్పరం గ్రహించుకోవాలి

రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల ఛేంబర్ల ఫెడరేషన్ మెమోరాండానికి షానవాజ్ ఖాన్ వివరణ

హైద్రాబాద్, అక్టో 18

రయిళ్ళలో సామగ్రి రవాణా జరిగినప్పుడు నష్టం జరిగినా రవాణాలో కొంత సామగ్రి లోపించినా దానిబాధ్యతను రైల్వేలే వహించి నష్టం చెల్లించాలన్న రైల్వే రవాణా విచారణ సంఘ సిఫారసుపై కేంద్రం తీవ్రంగా ఆలోచిస్తున్నదనీ నిర్ణయానికి ముందు యీవిషయం సుదీర్ఘంగా పరిశీలించాల్సి ఉంటుందనీ రైల్వేల ఉపమంత్రి షానవాజ్ ఖాన్ నేడిక్కడ తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల ఛేంబర్ తరఫున నేడాయన గౌరవార్థము రిట్జుహోటల్‌లో విందు జరిగింది. ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ పి. ఎల్. భండారి ఒక మెమోరాండము సమర్పించారు.

మెమోరాండానికి జవాబిస్తూ షానవాజ్ ఖాన్ రైలియుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోబడుతాయని చాలా రైలియులు అబద్ధపు రైలియులై కోర్టుల కెక్కుతున్నాయనీ అన్నారు.

సామగ్రి రవాణాకు కార్లరవాణాకు వాగన్ల కొరతను గురించి, వివిధ రయిల్వేల మధ్య సయోధ్య లేకుండడాన్ని గూర్చికూడా మెమోరాండంలో తెలుపబడింది. ఆంధ్రప్రదేశ్‌లోని పరిశ్రమలకు సింగరేణి బొగ్గు తగినంతఅందడములేదనీ దక్షిణ రైల్వేలకు సింగరేణి బొగ్గు సప్లయి కావడమేయిందుకుకారణమనీకూడా పేర్కొనబడింది. అందువల్లరైల్వేల బొగ్గు అవసరాలు మునుపటివలె బెంగాల్, బీహార్ గనులనుండి తీర్చబడాలని సూచించబడింది.

ఇందుకు జవాబిస్తూ షానవాజ్ ఖాన్ భారత రైల్వేల విస్తరణ పథకాలు ధనాభావంవల్ల పరిమితమైనప్పటికీ ద్వితీయ ప్రణాళికాంతానికి 162 మిలియన్ టన్నుల సరుకు రవాణా సౌకర్యాలు వాటితోపాటు ప్రయాణీకుల సౌకర్యాలు కల్పించబడ్డాయనీ వివిధ ప్రాజెక్టులకు ఉక్కు కర్మాగారాలకు సరుకులు సామగ్రి రవాణాల ఆవశ్యకత పెరిగిందనీ అందువల్ల వాగన్ల ఇబ్బంది ఉన్నదనీ బెంగాల్, బిహార్ బొగ్గు గనుల ఉత్పత్తి రైల్వేలకు చాలడం లేదనీ తెలిపారు. హింగోలి-ఖండ్వాలైను త్వరలోనేపూర్తిచేయబడి రాకపోకలకువిడుదలైతే మీటర్‌గేజ్‌మీద సరుకు రవాణా ఇబ్బందులు తొలుగుతాయన్నారు. కష్టాలు ఇబ్బందులు పరస్పరం అర్థం చేసుకోబడాలని షానవాజ్ ఖాన్ అన్నారు.

రైల్వేలకు సప్లయిచేయబడుతున్న బొగ్గు నాసిరకముదై ఒక్కొక్కప్పుడు ఇంజన్లు చెడిపోతున్నాయని కూడా షానవాజ్ ఖాన్ ఆరోపించారు.

కమ్యూనిస్టు ప్రతినిధి వర్గం చర్చలు

కేంద్ర సిబ్బంది సమ్మె అనంతరం సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్‌లో తిరిగి పనిలోకి తీసుకోబడని 127 మందిని పనిలోకి తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య నాయకత్వాన ఒక కమ్యూనిస్టు ప్రతినిధి వర్గం షానవాజ్‌ఖాన్‌ను కలిసి చర్చించింది. రైల్వేయూనియన్ ఆఫీసువద్ద లాఠీఛార్జి సందర్భంగా అరెస్టయి యిప్పుడు విచారణలో ఉన్న 42 మందిపై కేసులు ఉపసంహరించుకొనేట్లు రాష్ట్రానికి చెప్పవలసిందని కూడా ప్రతినిధివర్గం కోరింది.

ఈసందర్భంగా డివిజనల్ సూపరింటెండెంటు రఫీ హైదరీ కూడా హాజరైనారు.

రిజర్వు అడవులలోని కంచెలు

పశువులను ఉచితంగా మేపుకోవడానికి అవకాశం

హైద్రాబాద్, అక్టో 18

తెలంగాణా ప్రాంతంలోని రిజర్వు అడవులలోగల వికయింపబడని కంచెలలో అవసరమైనప్పుడు పశువులను ఉచితంగా మేపుకోవడానికిగాను అటవీ శాఖ ప్రధానాధికారి ఆమోదంతో కలెక్టరు అవకాశం కల్పించాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

జామ పరిస్థితులు తీవ్రంగా వుండి, సహాయక చర్య లేవీ గైకొనబడని ప్రాంతాలలో వంట చెరుకును తలమోపులుగా తీసుకోపోవడానికి అటవీ శాఖ ప్రధానాధికారితో సంప్రదించి కలెక్టరు అనుమతి ఇవ్వవచ్చు.

మితవ్యయానికై ప్రమాణ స్వీకారాలు

వివిధకళాశాలల్లో శ్రద్ధాసక్తులతో ప్రచారం

హైద్రాబాదు, అక్టో 18

ఆంధ్రప్రదేశ్ గవర్నరు ప్రారంభించిన "మితవ్యయం" ఉద్యమం సందర్భంగా జంటనగరాలలోని వివిధ కళాశాలలలోతీసుకోబడినచర్యలనుగూర్చి అనేకంగా వార్తలు అందుతున్నాయి. హైదరాబాదు మహిళా కళాశాలలో 1,600 మంది విద్యార్థినులు, 100 మంది అధ్యాపకురాండ్రు హాజరై ఒకసభలో యీఉద్యమ లక్ష్యాలు వివరింపబడినవి. తరువాత అందరు విద్యార్థినులచేత ప్రమాణస్వీకారం చేయించబడింది. ఈ ఉద్యమ ప్రచారానికి విద్యార్థినుల సంఘంకూడా ఒక సమావేశాన్ని ఏర్పాటుచేస్తున్నది. హైద్రాబాదు సిటీ కళాశాలలో సెప్టెంబరు 2, 3 తేదీలలో జరిగిన హైద్రాబాదు దక్షిణ మండల పాఠశాలల ఇంగ్లీషు ఉపాధ్యాయుల సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ మితవ్యయం ఉద్యమాన్ని గూర్చి ప్రసంగించారు. ఆర్. వి. వి. ఆర్.ఆర్. మహిళా కళాశాల గాంధీ స్టడీ సర్కిల్ వారు ఈ పథకాన్ని, విద్యార్థినులు, అధ్యాపకురాండ్ర సంపూర్ణ సహకారంతో విజయవంతంగా అమలు జరుపుతున్నారు. హైద్రాబాదు వ్యాయామ విద్యా కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులను సాధ్యమైనంతవరకు ఖర్చులు తగ్గించుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు.

తరగతి గదులలోనూ, కళాశాల ఆవరణలో ప్రముఖ స్థలాలలోనూ మితవ్యయాన్ని ప్రోత్సహించే నినాదాలు వ్రాసిన పోస్టర్లు పుంచడము ద్వారా ఈ ఉద్యమానికి తీవ్ర ప్రచారము ఇవ్వడానికి సైఫాబాదు సైన్సు కళాశాలవిద్యార్థులు నిశ్చయించారు. ఈసందర్భంగా సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రారంభించడానికికూడా వారు తీర్మానించుకున్నారు. యూనివర్సిటీ సైన్సు కళాశాలలోనూ, పశువైద్య కళాశాలలోను విద్యార్థిసంఘ ప్రారంభోత్సవానికి ఖర్చు బాగాతగ్గింపబడింది. యూనివర్సిటీ సైన్సు కళాశాల విద్యార్థులు 1960 అక్టోబరు నెలలో మితవ్యయంప్రచారవారాన్ని జరుపడానికి కూడా నిశ్చయించారు. ఆహారవస్త్రాలపైదుబారాపూర్తిగాతగ్గిస్తామని, విహారవిలాసాలనుంచి దూరముగా వుంటామని ముంతాజ్ కళాశాల విద్యార్థులు ప్రతినబూనారు. బద్రుకా కళాశాల విద్యార్థులకు 1960 సెప్టెంబరు 9వ తేదీన జాతీయ ప్రణాళికా దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ గవర్నరు సందేశాన్ని వివరించి చెప్పారు.

ఉస్మానియా వైద్య కళాశాల, న్యూసైన్సు కళాశాల, గాంధీవైద్య కళాశాల, హైద్రాబాద్ సాయం కళాశాల, అన్వరుల్ ఉలూమ్ కళాశాల, సికింద్రాబాదు సాయంకళాశాల ప్రభుత్వ శిక్షణ కళాశాలలలో యీ ఉద్యమ ప్రచారానికై విస్తృతంగా చర్యలు గైకొనబడుతున్నాయి.

మా ఖాతాదారులకు దీపావళి అభినందనలు

పురోహిత్ & కంపెని

బుక్ సెల్లర్స్ & పబ్లిషర్స్

హెడ్డాఫీసు: సుల్తాన్‌బజార్. హైద్రాబాద్. ఫోన్: 4917

బ్రాంచి: గన్‌ఫౌండ్రి, హైద్రాబాద్ ఫోన్: 34149.

స్కూల్, కాలేజీ మరియు జనరల్ పుస్తకములకు ప్రఖ్యాత కేంద్రము.

(A. A)

దీపావళి సందర్భమున

మా మిత్రులకు, ఖాతాదారులకు హృదయపూర్వకాభినందనలు

నేటిరాత్రి 7 గం॥ నుండి 10-0 గం॥ వరకు జరుగు పూజలకు విచ్చేయగలరని కోరుచున్నాము.

నీలకంఠం నరసింలు

బట్టల దుకాణం

సుల్తాన్‌బజార్, హైద్రాబాద్. స్థాపితం: 1914. ఫోన్: 4907.

A. A.

దీపావళి సంచిక

(16 పేజీలతో రేపు విడుదల)

శ్రీయుతులు ఆత్మకూరి గోవిందాచార్యులు, ఉండేల మాలకొండారెడ్డి. గోవిందరాజుల శ్రీనివాసమూర్తి, పి. దామోదరస్వామి, భాగవతుల రామకోటయ్య, నూకల సత్యనారాయణశాస్త్రి, వెల్దండ ప్రభాకరామాత్యుడు, బిదురు వేంకట శేషయ్య, వాసిరాజు ప్రకాశం, శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి, నాయని కృష్ణకుమారి, పి. యశోదా రెడ్డి, వి. రామశేషమ్మ ఇంకా పలువురి రచనలు; సీరియల్ నవల నివేదన, బాలవిహార్, క్రీడారంగము మున్నగు శీర్షికలు; చిత్రాలు వగైరా ఆకర్షణలతో యీ ప్రత్యేక సంచిక అలంకృతమైంది.

మా ఖాతాదారులందరికి దీపావళి సందర్భమున శుభాభినందనలు!

ఫ్యాషన్స్

క్లాత్ మర్చంట్స్ పార్కులేన్, సికింద్రాబాద్.

ఎలక్ట్రిక్ డ్రైక్లీనర్స్ హైద్రాబాద్, సికింద్రాబాద్.

మరియు

క్వాలిటీ క్లీనర్స్

(A. A)

దీపావళి సంతోషసమయమున

మా ఖాతాదారులకు, మిత్రులకు హార్దికాభినందనలు

మరియు

నూతన సంవత్సర శుభాకాంక్షలు!

హైద్రాబాద్ కెమికల్ & ఫార్మస్యూటికల్ వర్క్స్ లిమిటెడ్

ఇండస్ట్రియల్ ఏరియా, అజమాబాదు, హైద్రాబాదు.

[A. A.]

కార్మికులపై కార్మికుల దాడి

ఇరువురికి తీవ్రగాయాలు

హైద్రాబాద్, అక్టో 18

చార్మినార్ సిగరెట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న శ్రీ వై. యల్. గంగారామ్, శ్రీ దేవరాజ్ అనువారిపై అదే ఫ్యాక్టరీలో పనిచేస్తున్న మరికొందరు కార్మికులు (కమ్యూనిస్టు పార్టీ బల్యము గలవారు) మరియు ప్రిగా టూల్స్ కంపెనీలో పనిచేస్తున్న వారి అనుకూలురతో కలసి మొన్న సాయంత్రము అకస్మాత్తుగా ఐపొలేషన్ ఆసుపత్రివద్ద దాడిజరిపి చాలా ప్రమాదకరమయిన గాయాలు కలిగించి పారిపోయారు. ఈసందర్భంలో పోలీసులు ఇరువురు వ్యక్తుల్ని పారిపోతుండగా పట్టుకొని అరెస్టు చేశారు. ప్రమాదస్థితిలోఉన్న శ్రీ గంగారాంను ఉస్మానియా ఆసుపత్రిలోచేర్చారు. ఈసంఘటన కంపెనీలోఉన్న మరో యూనియన్‌ను చిన్నాభిన్నము చేయుటకు తలపెట్టబడిందని భావించబడుతున్నది ప్రిగాటూల్స్ కార్మికుల ప్రేరణతో ఇట్లదాడి జరగడం ఇది రెండవది.

దుర్గాపూర్ బొగ్గుగనుల అభివృద్ధి

కలకత్తా, అక్టో 18

ప్రభుత్వ పరిశ్రమలకు సరఫరా చేయుటకు దుర్గాపూర్ ప్రాంతంలోని బొగ్గుగనులను వినియోగించుటకు బెంగాల్ ప్రభుత్వం తలపెట్టుచున్నది

ప్రస్తుతం దుర్గాపూర్ పరిశ్రమలకు ప్రయివేట్ గనుల నుండి బొగ్గు సరఫరా జరుగుతున్నది. జమీందారీపద్ధతి రద్దుచేయబడిన తర్వాత వృథాగా పడియున్న ఆ కాలరీ భూములను వినియోగించుటకై రాష్ట్ర తృతీయ ప్రణాళికలో రు. 158 లక్షలు కేటాయించబడినవని ప్రభుత్వప్రతినిధిఒకరు తెలిపారు.

హత్యానేరంనుండి హబీబ్ అలీ విడుదల

హైదరాబాద్, అక్టోబర్ 18

అడిషనల్ సెషన్స్‌జడ్జి శ్రీ వి. భాస్కరరాజు, హత్యానేరంనుండి డైరెక్టర్ ఆఫ్ ప్రెజరిస్, కంపైలేషన్ సెక్షన్ సూపరింటెండెంటు శ్రీ హబీబ్ అలీని విడుదలచేశారు. ఇతనుఅక్బర్ జాబజారు కిళ్ళీఅంగడి ఉద్యోగి మహ్మద్ రసూల్‌ను ఆగస్టు 4,1960 న హత్యచేశాడనే నేరంపై నగర పోలీస్ నేరశాఖ అరెస్టుచేసి యుండెను. నేరస్తుని విడుదలచేస్తూ హత్యకు నేరారోపణకు సంబంధంలేదని న్యాయమూర్తి పేర్కొన్నారు. శ్రీ యస్.ఎ. నొమాని నేరస్తుని పక్షమున, శ్రీ పి. హన్మంతరావు ప్రభుత్వ పక్షమున ఈ కేసులో వాదించారు.

మీరు అద్భుతపడెదరు

మేము మీకు వివరంగా విలువగల మరియు తక్కువ వెలగల వాటివల్ల కలుగు లాభనష్టములు, రకరకాలవి చూపించగలము. ఎల్లప్పుడు జ్ఞాపకముఉంచుకొనుడు మంచి వస్తువులు మంచివెలకు దొరుకును. కొందరు మా స్నేహితులనుకునేవారు రంగుకు రంగు కలిపి నికరవస్తువులు నక్లీ వస్తువులతో పోటీ జరిపి మమ్ము అపకీర్తిపాలు చేయుటకు అనవసర క్రమపడుచున్నారు. తెలియని అమాయకులను పెడత్రోవపట్టించి, వెండి దొరికే వెలకు బంగారము అమ్ముజూపుచున్నారు. ఏ వైనపచ్చనీలి అద్దములజోడు 5 లేక 10 రూపాయలకు అమ్మబడునో అవే అద్దములు 20 లేక 30 రూపాయలకు యెందుకు అమ్మబడును? ఇవి తెలిసికొనుటకు యీ క్రింది అడ్రసు వారితో తెలిసికోండి:

మేనేజర్, షోరూం, కార్ఖానా

డా॥ ఎస్. ఎం. లుఖ్మాన్
ప్రత్యేక నేత్ర పరీక్షా నిపుణుడు

"జనతా ఆప్టిక్స్"
నిజాంషాహిరోడ్, హైద్రాబాద్.
ఫోన్ నెం. 5141.

రు. 5/- లకు రేడియో

ఈ రేడియో విద్యుత్ మరియు బ్యాటరీ లేకుండా శ్రావ్యమైన సంగీతము నిచ్చును. మా నూతన స్కీము ప్రచారమునకై యిది ప్రవేశపెట్టబడుచున్నది. పూర్తి తృప్తి నొసంగును. లేనియెడలడబ్బువాపసు, నిరాశచెందక వెంటనే ఆర్డర్లు పంపండి.

American Radio House,
Goal Bagh/ (R- 10) Amritsar.

శార్వరి సం॥ ఆశ్వయుజ బ॥ చతుర్దశి
రా 6-40 హస్త రా11-7
ఉ వ 7-31 మొ 9-7 వరకు
నరకచతుర్దశి; లక్ష్మీపూజ
(శాలివాహన శకము: 27-7-1882)
1960 అక్టోబరు 19 బుధవారము

"విను మగ్గోవిందుఁడు
సఖుఁడును బంధుఁడుఁ
గార్య గర్మఠుడు నై
నిన్నుం గొనియాడు
చుండ దురితంబను
పేరును గలదె నీకు
నసఘ చరిత్రా."

– భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 అక్టోబరు 19
బుధవారము

మూడవ ప్రణాళికలో వ్యవసాయము

మూడవ ప్రణాళికలో వ్యవసాయానికి కేటాయించిన మొత్తములు గమనించదగియున్నవి. మన దేశము అభివృద్ధి పొందవలెననినచో మొట్టమొదలు వ్యవసాయము అభివృద్ధి పొందవలసియుండును. మన దేశ ఆర్థిక, సామాజిక వ్యవస్థకు వ్యవసాయము ముఖ్య ప్రాతిపదికయను సత్యము నిర్వివాదాస్పదమైనది. కాని మొదటి రెండు ప్రణాళికలలో జరిగిన వ్యవసాయాభివృద్ధి తృప్తికరముగా లేదు. మొదటి ప్రణాళికలో వ్యవసాయానికి సముచిత ప్రాధాన్యము లభించలేదు. రెండవ ప్రణాళికలో కొంత ప్రాధాన్యము లభించినప్పటికిని, సాధించిన ఫలితాలు మాత్రము సంతృప్తికరముగా లేవు. పది సంవత్సరాల కృషి తరువాతనైనప్పటికిని ఆహార విషయములో మన దేశము స్వయం సమృద్ధము కాకపోవుట విచారకరము. ప్రతి సంవత్సరము విదేశాలనుండి ఆహార పదార్థాల దిగుమతి గావించుకొని, అందుకొరకు కోట్ల రూపాయలను ఖర్చు చేయవలసివచ్చుచున్నది. నిజానికి ఆహార పదార్థాల యెగుమతులద్వారా విదేశనాణెములను పుష్కలముగా సంపాదించవలసిన మన దేశము, అందుకు భిన్నముగా యితర దేశాలనుండి ఆహార ధాన్యాలను దిగుమతి గావించుకొనవలసివచ్చుట విచారకరమైన సంగతి.

మన ప్రభుత్వము, మన ప్రణాళికాసంఘము యీ పరిస్థితిని నివారించవలెనని దృఢనిశ్చయముతోనున్నవి. ఈ దృఢనిశ్చయముతోనే మూడవ ప్రణాళిక రూపొందించబడి, కేటాయింపులు చేయబడియున్నవి. ఈ కేటాయింపుల పంపకము గూడ త్వరలో జరుగగలదు. వ్యవసాయము కొరకు ప్లానింగ్ కమిషన్ నియమించిన ప్యానల్ యీవారము క్రొత్త ఢిల్లీలో సమావేశమై జరిపిన చర్చలు, చేసిన నిర్ణయాలు గమనించదగియున్నవి. మూడవ ప్రణాళిక పూర్తియగువరకు ఆహార రంగములో దేశము స్వయం సమృద్ధము కావలెనను లక్ష్యముతో మనము ముందడుగు వేయుచున్నాము. రెండవ ప్రణాళికలో వ్యవసాయాభివృద్ధి కొరకు మూడు నూర్ల యిరువది కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించబడియుండెను. కాని మూడవ ప్రణాళికలో యిందు కొరకు ఆరు నూర్ల యిరువది యైదు కోట్ల రూపాయలు కేటాయించబడినవి. ఇదేవిధముగా నీటి పారుదల ప్రాజక్టుల కొరకు మూడవ ప్రణాళికలో ఆరు నూర్ల యేబదికోట్ల రూపాయలు కేటాయించబడినవి. సహకార సంఘాలద్వారా ఆర్థిక సహకారము జేయుటకు సుమారు యేడు నూర్ల డెబ్బది కోట్ల రూపాయల వరకు కేటాయించబడినవి. ఈ కేటాయింపులు వ్యవసాయానికి ప్రభుత్వము మరియు ప్రణాళికా సంఘము యిచ్చుచున్న అత్యధిక ప్రాధాన్యమునకు తార్కాణములైయున్నవి.

ఈ సందర్భమున జరిగిన చర్చలలో ప్యానల్ సభ్యులు మొదటి రెండు ప్రణాళికలలోని అనుభవమును గుర్తించి,మూడవ ప్రణాళికలో పురోగమించవలెనని అభిప్రాయపడినారు. ఈ అభిప్రాయము మిక్కిలి సమంజసమైనది. ఎన్ని మొత్తాలు కేటాయించినప్పటికిని, మన ఉద్దేశాలు యెంత మంచివైనప్పటికిని వానిని అమలు చేయవలసిన యంత్రాంగము సమర్థమైనది కాకపోయినచో ప్రయోజనము హెచ్చుగా కలుగజాలదు. ఈ దృష్టితో యీ పథకాలను అమలు చేయు యంత్రాంగమును వ్యవస్థీకరించవలసియుండునని ప్యానల్ సభ్యులతోపాటు కేంద్రములో ప్లానింగ్ మంత్రివర్యులైన శ్రీ నందా గారు అభిప్రాయపడినారు. అందుచేత యీ విషయమై కేంద్ర స్థాయిలోను, రాష్ట్ర స్థాయిలోను ప్రత్యేక ప్రాధాన్యము యిచ్చుట జరుగగలదని ఆశించుచున్నాము.

అధిక ఉత్పత్తి కొరకు రైతులకు తగినప్రోత్సాహము లభించవలసియుండును. ఈ ప్రోత్సాహము అనేక విధాలుగా లభించవలసియుండును. రైతులకు వ్యవసాయము లాభదాయకమైన వృత్తి కావలసియుండును. అందుకొరకు వారు పండించిన ధాన్యమునకు గిట్టుబాటైన ధర లభించవలసియుండును. నీటి పారుదల సౌకర్యాలు మన దేశములో తృప్తికరముగా లేవు. అతివృష్టి, అనావృష్టి బాధలనుండి రైతులు విముక్తులు కావలసియుండును. అందుకొరకు పెద్ద ప్రాజక్టులతో పాటు చిన్న నీటివనరులను గూడ అభివృద్ధి చేయవలసియుండును. ఆధునిక వ్యవసాయ పద్ధతుల ప్రచారము రైతాంగములో చక్కగా జరుగవలసియుండును. సరియైన పెట్టుబడి సౌకర్యాలు, మంచి విత్తనాల సదుపాయాలు మొదలైనవి రైతుకు సకాలములో లభించవలసియుండును. పంటలకు సంక్రమించు పురుగుల నివారణ సౌకర్యాలు, పశు సంవర్థక కృషికి ప్రోత్సాహము మొదలైన సహాయ సహకారాలు రైతుకు తగినంతగా లభించవలసియుండును. ప్రణాళికా సంఘము యీ విషయాలను గమనించి అవసరమైన సహాయము చేయుటకు నిశ్చయించుట సంతోషకరమైన సంగతి.

న్యూఢిల్లీ, అక్టో 18

టోక్యోలో జరిగిన అంతర పార్లమెంటరీ యూనియన్ మహాసభలో పాల్గొని లోకసభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ నేడు న్యూఢిల్లీకి తిరిగి వచ్చారు.

అంతర్జాతీయ ఉద్రిక్తతల తగ్గింపు

అన్ని దేశాలు కృషి చేయాలన్న తీర్మానం ఆమోదం

న్యూయార్క్, అక్టో 18

అంతర్జాతీయ ఉద్రిక్తతల తగ్గించి ప్రపంచశాంతి సాధనకు అన్ని దేశాలు కృషిచేయాలని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ గతరాత్రి అపీల్ చేసినది

28 దేశాల సహకారంతో భారత దేశం ప్రతిపాదించిన ఈ తీర్మానము ఏకగ్రీవంగా ఆమోదింపబడింది. సమావేశంలో పాల్గొన్న 91 దేశాల ప్రతినిధులు ఈతీర్మానాన్ని బలపరిచారు.

సోవియట్ యూనియన్ ప్రతినిధి వలేరియన్ జోరిన్ యునైటెడ్ స్టేట్స్ ప్రతినిధి జేమ్స్‌వాడ్స్‌వర్తు ఈతీర్మానాన్ని సమర్థిస్తూ మాట్లాడారు. ప్రపంచ ఉద్రిక్తతల తగ్గింపుకు పాశ్చాత్యరాజ్యములు అడ్డుతగులు తున్నాయని సోవియట్ ప్రతినిధి ఆరోపించాడుగూడా. వెనిజులా ప్రతినిధి డా॥ కార్లోస్ సోసారోడ్రిగ్ రాజ్యాలు కూటములుగా ఏర్పడరాదన్నారు.

గ్రామ సహాయకుల శిక్షణ శిబిరము

కొడకండ్ల గ్రామములో

సూర్యాపేట, అక్టో 18

ఒక ప్రత్యేక వ్యవసాయ గ్రామ సహాయకుల శిక్షణ శిబిరము సూర్యాపేట పంచాయతీ సమితి అధ్వర్యములో కొడకండ్ల గ్రామములో నిర్వహింపబడుచున్నది. ఈ శిక్షణ శిబిరము అభివృద్ధి కర్తయైన రైతు శ్రీ కృష్ణారెడ్డిచే ప్రారంభింపబడినది. ఈ శిక్షణ శిబిరములో మూడు రోజుల పాటు 50 గ్రామ సహాయకులకువ్యవసాయము పశుగణాభివృద్ధి పంచాయతీ కమిటీలు సహకార సంఘాలు మొదలగు విషయాలపై శిక్షణయివ్వబడుతుంది.

ఈ శిక్షణ శిబిరములో నల్లగొండజిల్లా పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ శ్రీ సి. వి. నరసింహారెడ్డి ప్రసంగిస్తూ నల్లగొండ జిల్లాలో రెండవ పంచవర్ష ప్రణాళికకు ప్రభుత్వము 88 కోట్ల రూపాయలు వ్యయపరచినదన్నారు. ఈ వ్యయాన్నమనుసరించి జిల్లాలో నాగార్జునసాగర్, మూసీ ప్రాజెక్టులు యాతవాకిళ్ళ ప్రాజెక్టు నిర్మింపబడుచున్నవి. మరియు నల్లగొండ జిల్లాలో 14 అభివృద్ధి బ్లాకులు పనిచేస్తున్నవన్నారు.

సాంఘిక విద్యావ్యాపకుడు శ్రీ నరసింహారావు ప్రసంగిస్తూ యీశిక్షణ శిబిరముయొక్క ఆదర్శాలను ఆశయాలను వివరీకరించారు. యిందులో శిక్షణ పొందిన తదుపరి గ్రామ సహాయకులు గ్రామ ప్రజల అభివృద్ధికి అధిక ఆహారోత్పత్తికి ప్రణాళికాభివృద్ధికి పాటుపడవలెనన్నారు. యీ సందర్భములో ఒకప్రదర్శన ఏర్పాటు చేయబడినది. యీ ప్రదర్శనలో అభివృద్ధికరమైన పనులు ప్రదర్శింపబడినవి. తదుపరి పంచవర్ష ప్రణాళికలు అనే డాక్యుమెంటరీ ఫిలిం ప్రదర్శన చేయబడినది. ఈ ఫిలిం ప్రదర్శన నల్లగొండజిల్లా పబ్లిసిటీ యూనిట్ చేయబడినది.

హోటల్ వర్కర్లకు ప్రాతినిధ్యం

వేతన నిర్ణాయక సంఘంలో ఉండాలని అభ్యర్థన

హైద్రాబాదు, అక్టో 18

హోటలు మరియు యితర భోజనశాలలందు పనిచేసే ఉద్యోగులకై కనీస వేతన నిర్ణాయక సంఘ నియామకాన్ని ఆహ్వానిస్తూ, ఆంధ్రప్రదేశ్ హోటలు వర్కర్ల ఫెడరేషన్ అభ్యర్థికి సంఘమందు స్థానం కల్పించనందుకు ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ కె. యల్. మహేంద్ర విచారాన్ని వెలిబుచ్చారు. ఐ. యన్. టి. యు. సి. ఆధ్వర్యంలోనున్న వరంగల్ హోటలు వర్కర్ల సంఘమునకు స్థానం కల్పించారు. కాని హైదరాబాద్ నగరము నుండి ఒక్క అభ్యర్థికైనా స్థానం కల్పించలేదనియు యిట్టి పక్షపాత వైఖరివల్ల ఉద్యోగులలో అశాంతి ప్రబలిందనియు ఫెడరేషన్ అభ్యర్థిని వేతన నిర్ణాయక సంఘంలో చేర్చవలెననియు వీరు కోరారు అభ్యర్థిత్వాన్ని సాధించే నిమిత్తమై శ్రీ కె.యల్. మహేంద్ర మరియు శ్రీ టి. పి. కృష్ణాతో కూడిన రాయబార వర్గము కార్మిక మంత్రి శ్రీ రామచంద్రారెడ్డిని కలసి ఒక అభ్యర్థి పత్రాన్ని కూడ నిన్న సమర్పించింది.

మధ్యప్రదేశ్ సోషలిస్టుపార్టీ

భోపాల్, అక్టోబర్ 18

వచ్చే జనరల్ ఎన్నికలలో నూరు స్థానాలకు పోటీచేయడానికి మధ్యప్రదేశ్ సోషలిస్టుపార్టీ తాత్కాలికముగా నిర్ణయించినది.

నకిరెకల్లు పంచాయతీ సమితి

పంచాయతీ రాజ్ అవతరణోత్సవము

నల్లగొండ, అక్టో 18

నవంబరు 1 వ తేదీన నకిరెకల్లు పంచాయతీ సమితిలో పంచాయతీ రాజ్ అవతరణోత్సవముజరుపబడును. ఈ సందర్భంలో క్రింద ఉదాహరించిన కార్యక్రమాలు నిర్వహించబడునని పంచాయతీసమితి బి.డి.ఓ. శ్రీ మధుసూదన్ స్వామి తెలియజేశారు.

పంచాయతీ రాజ్ అవతరణోత్సవ సందర్భముగా నకిరెకల్లు గ్రామంలో మరియు ఇటుకులపహాడ్ గ్రామంలో మధ్యాహ్నము భోజనము ఏర్పాటు మరియు మామిడాల, మంగలపల్లి గ్రామాలలో యువజన క్లబ్బులఏర్పాటు చేయబడును. ఈ సందర్భములో ఒక రహదారి వంగమర్తి నుంచి మాధారం, ఓగోడుగ్రామాలకు సుమారు 20 వేల రూపాయల వ్యయముతో నిర్మింపబడును. ఈ రహదారి నిర్మాణానికయ్యే వ్యయములో రు. 6 వేల ప్రజా విరాళాలు చేరి యుండగలవు. మరియొక రహదారి కడపర్తినుంచి అడ్లూరు గ్రామము వరకు సుమారు 20 వేల రూపాయల వ్యయముతో నిర్మింపబడును.

ఈ పంచాయతీ రాజ్ అవతరణోత్సవ సందర్భములో సమితిస్థాయిలో నకిరెకల్లు గ్రామములో మహిళా సమాజము యేర్పాటు చేయబడును. మరియు "బాలవాడ" ప్రారంభోత్సవము చేయబడును. ఈ భవన నిమిత్తము ప్రజలు 15 వందలరూపాయలు విరాళమిచ్చారు. సాంఘిక సంక్షేమ కేంద్రాలు సోషల్ వెల్ఫేర్‌బోర్డు అధీనములోంచి పంచాయతీ సమితి అధీనములోనికి తీసుకొనడానికి ఒకతీర్మానము చేయబడినది. ఈ కేంద్రాలకు ఆయేళ్ళఖర్చులో 87 శాతము ఆయా పంచాయతీ కమిటీలు భరించవలసి ఉంటుంది. ఇట్టి సాంఘిక సంక్షేమ కేంద్రాలు చందుపట్ల, నోముల, ఇటుకల పహాడ్, కేతేపల్లి గ్రామాలలో కలవు.

పోరుమామిళ్ళలో సర్వోదయ కార్యకర్తల సమావేశం

పోరుమామిళ్ళ, అక్టో 18

పోరుమామిళ్ళ గ్రూపుకు సంబంధించిన ఖాదీ కమీషను కార్యకర్తలు, గ్రామ సహాయకులు, గ్రామ కార్యకర్తల సమావేశం 11వ తేదీన పోరుమామిళ్ళ రహదారి బంగాళాలో జరిగింది. పైసమావేశమునకు ఖాదీ స్పెషల్ ఆఫీసరు శ్రీ కె. వెంకట్రాముడుగారు, జిల్లా నవనిర్మాణసమితి కార్యదర్శి శ్రీ వి. వీరబ్రహ్మంగారు, శ్రీ వి. కె. రామారావుగారు, బద్వేలు గ్రూపు ఏరియా అర్గనైజరు శ్రీ శేషవులుగారు మొదలగు వారు హాజరైనారు.

పైసమావేశం ముఖ్యంగా పోరుమామిళ్ళ ఏరియాలో పడుకు నూలు అభివృద్ధిని గూర్చి జరుపబడింది. ప్రాంతీయ రాట్నములు గ్రామస్థులకు సరఫరా చేయడం, ఒక పౌను దూది ప్రథమంలో ఉచితముగా ఇవ్వడమూ జరుగుతుంది.

ఖాదీ స్పెషల్ ఆఫీసరు శ్రీ కె. వెంకట్రాముడుగారు ఏరియాలో ఖాదీ ఉత్పత్తికి ప్రస్తుతంఉన్న అవకాశాలను గూర్చి తెలుసుకున్నారు. ఖాదీకార్యకర్తలు, సర్వోదయ కార్యకర్తల సహకార సహయోగములను స్వీకరిస్తూ కార్యక్రమము జరిపించవలసినదిగా కోరారు.

శ్రీ వి. కె. రామారావుగారు పడుకు నూలు అభివృద్ధిని గూర్చి మాట్లాడుతూ ఈ ఏరియాలో ఇది ఒక ప్రత్యేకమైన కార్యక్రమమని ఎంచి విరివిగా రాట్నాలు పరిచేసేటట్లు కృషిచేయవలసినదిగా కార్యకర్తలకు హితవు చెప్పారు.

శ్రీ వీరబ్రహ్మంగారు పథకము యొక్క వివరాలు, సాధించవలసిన లక్ష్యాల గురించి వివరంగా చెప్పారు. బద్వేలు తాలూకాను సంపూర్ణ ఖాదీ క్షేత్రముగా తయారు చేయాలని కోరారు.

బకింగ్‌హామ్ ప్యాలెస్‌లో విందు

లండన్, అక్టోబర్ 18

బకింగ్‌హామ్ ప్యాలెస్‌లో పుష్పాలతో అలంకరింపబడినబాల్ రూమ్‌లో నేపాల్ రాజదంపతులకు ఎలిజబత్ రాణి డ్యూక్ ఆఫ్ ఎడింబరో గతరాత్రి విందుఇచ్చారు. ఈవిందుకు బ్రిటిష్ రాజకుటుంబ సభ్యులు విదేశరాయబారులు ఇతర ముఖ్యులు హాజరయినారు.

పాకిస్తాన్‌లో ఇంధన వైలాల ధరలు

మరికొంత కోతను ప్రభుత్వం కోరగలదట

కరాచి, అక్టోబర్ 18

పాశ్చాత్య నూనె కంపెనీల నుండి మరికొంత ధర తగ్గింపును పాకిస్తాన్ ప్రభుత్వం కోరనున్నది.

ఇంధన వైలాల ధరల సమస్యను పరిశీలించుటకు ఒక నిపుణుల కమిటి వేయబడినది. ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలోని ధరలతో తమ దేశంలోని ధరలను పోల్చి చూచి సమరీతిలోఉన్నవి లేనివి ఈ కమిటి విచారిస్తుంది.

భూమిపరిమితుల సంఘానికి రాజీనామా

శ్రీ ఎ. కె. గోపాలన్ ప్రకటన

న్యూఢిల్లీ, అక్టో 18

భూమిపరిమితులపై ప్లానింగ్ కమిషన్ నియమించిన కమిటీ సభ్యత్వానికి లోకసభలోని కమ్యూనిస్టుపార్టీ ఉపనాయకుడు శ్రీ ఎ.కె. గోపాలన్ రాజీనామా యిచ్చారు.

ఆ కమిటీలు సలహాలు, నిర్ణయాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశీలించనప్పుడు ఆ కమిటీలో సభ్యుడుగా కొనసాగడం కాలహరణానికే నని శ్రీ గోపాలన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

భూసంస్కరణలు ఫార్సు అనీ భూములు పంపిణీకి మిగలకుండా పరిమితిని విధించడమే జరుగుతున్నదనీ కేరళ బిల్లును ఉదాహరించి శ్రీ గోపాలన్ పేర్కొన్నారు.

కటాంగాలో శాంతి స్థాపన

సమితి దళాల నియోగంపై అంగీకారం

ఎలిజబత్‌విల్లి, అక్టో 18

కాంగోలోని సమితి ప్రతినిధి సైనిక సలహాదారు జనరల్ రికేకటాంగా రాష్ట్ర ప్రధాని పాంబే ఆరాష్ట్రంలోని ఆఫ్రికన్ తెగల మధ్య జరిగే ఘర్షణల అణచుటకు సమితి దళాలను నియోగించడంపై ఒక అంగీకారానికి వచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌కు ఇజ్రాయిల్ కోడిపిల్లలు

హైద్రాబాద్, అక్టో 18

ఆంధ్రప్రదేశ్‌కు ఇజ్రాయిల్ టి. సి. యం. ద్వారా వైట్ రాక్ జాతికి చెందిన 2000 కోడి పిల్లలను ఉచితబహుమానముగా యిచ్చింది. పశుశాఖ డైరెక్టర్ డా॥ పి. ఎం. ఎస్. నాయుడు పై విషయాన్ని పత్రికా ప్రతినిధులకు తెలుపుతూ ఈ రోజే విమానంలో అవి యిచ్చటికి రాగలవన్నారు. వీటిని మాంసాహారంగా ఉపయోగపడేందుకువ్యవసాయకర్మాగారాలలో వృథాపోయే పదార్థాలనుపయోగించి ప్రయోగాలు చేయడానికిఉపయోగిస్తారట. 6మాసాల్లోవృద్ధి చెందునట్టి యీ జాతి తినుటకు ముఖ్యంగా ఉపయోగిస్తుంది. పైప్రయోగాలు డా॥ అర్లుమూరు మరియు పశుశాఖ డైరెక్టర్ పర్యవేక్షణలో నిర్వహింపబడుతాయి కోడిపిల్లలు రాజేంద్రనగర్‌లో పెంచబడుతాయి. ఈ ప్రణాళికా ఖర్చులన్నియు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చి భరిస్తుంది.

ఆంధ్రలోని రెండు క్రికెటు సంఘాలు

వివాద పరిష్కారానికి ఉభయ వర్గాల అంగీకారం

హైద్రాబాదు, అక్టోబర్ 18

క్రికెట్ కంట్రోల్‌బోర్డు అధ్యక్షులు శ్రీ ఆర్. కె. పాటిల్ కృషివల్ల ఆంధ్రలో రెండు క్రికెట్ సంఘాల స్థాపనకు దారితీసిన వివాదం పరిష్కారమైనది.

సంవత్సరంనుండి నలుగుతున్న ఈ వివాద పరిష్కారానికి మూడురోజుల క్రితం శ్రీ పాటిల్ ఇచ్చటికివచ్చారు. రెండు పక్షాలవారు పాటిల్ ఇచ్చే తీర్పుకు బద్ధులై ఉండుటకు అంగీకరించారు. ఇప్పుడు ఒక ఒప్పందం ఏర్పడుతుండటంవల్ల రాంజిట్రోఫీ మ్యాచ్‌లు ఈ ప్రాంతంలో షెడ్యూలు ప్రకారం జరుగుతవి.

కేరళ మంత్రివర్గంలో చీలికలనేవి లేవు

గవర్నర్ శ్రీ గిరి ప్రకటన

కాలికట్, అక్టో 18

కేరళ మంత్రివర్గంలో చీలికలున్నవనే వదంతుల్ని గవర్నర్ శ్రీ వి. వి. గిరి ఖండించారు.

మంత్రివర్గ అంతర్గత వ్యవహారాలు బాగా తెలిసినవాడుగా తాను యీ మిశ్రమ ప్రభుత్వం చాలా బాగా పని చేస్తున్నదని చెప్పగలనన్నారు. 1962 లో ఎన్నికలుండవన్నారు.

నిర్ణీత ధరకు మెట్రిక్ తూకాల అమ్మకం

తూకాలు కొలమానాల శాఖ కంట్రోలరు ప్రకటన

హైద్రాబాద్, అక్టో 18

నిర్మాణ ధరలు ఎక్కువగా ఉన్నప్పటికి తూకాల ధరలను పెంచకుండా ఉంచటానికి తూకాలు కొలమానాలు అమ్మే వ్యాపారస్థులు అనేక మంది వాటి ఉత్పత్తిదార్లతో కలిసి యీ మధ్య నిర్ణయించారు. 50 కిలో గ్రాములనుంచి 100 గ్రాముల వరకు తిరాళ్ళుండే తూకాల సెట్టు ఒకటికిఅమ్మకంపన్ను అన్నీ కలుపుకుని చిల్లరధర రు. 70-40 న. పైసలని ప్రకటించబడింది.

కొన్ని ప్రాంతాలలో ఇప్పటికీ తూకాలు విపరీతమైన ధరలకు అమ్ముతున్నట్లు తూకాలు కొలమానాలశాఖ కంట్రోలర్ కార్యాలయానికి ఫిర్యాదులు వచ్చాయి. ఈ ధరలను అదుపులో ఉంచటానికి చట్టబద్ధమైన కంట్రోలు లేకపోయి నప్పటికీ, ప్రస్తుత ధరలకు తమంతట తాముగా ముందుకు వచ్చి సమ్మతించిన ఉత్పత్తిదార్ల తూకాలను మార్కెట్టులోకి సరిపడినంతగా తేవటానికి యీ శాఖ గట్టిగా కృషిచేస్తున్నది. పైన పేర్కొన్న ధరలు దిగువ ప్రేడుమార్కులువున్న తూకాలకు మాత్రమే వర్తిస్తాయి.

ఎస్. కె ఎస్. ఎం. ఓ. ఐ.

రంగంలో కొత్త ఉత్పత్తిదార్లు ప్రవేశిస్తున్నారు. వాళ్ళుకూడా స్వచ్ఛందంగా పైనిర్ణీత ధరకు సమ్మతించినవుడు వాళ్ళ ప్రేడ్ మార్కులుకూడ పత్రికలలో ప్రకటింపబడుతవి.

రవాణా ఖర్చుల మూలంగా జిల్లాలలో ధరలు ఎక్కువగా ఉంటై అక్కడవుండే ధరలు యీ శాఖకు చెందిన స్థానిక ఇన్‌స్పెక్టరు కాళ్ళాలయంనుంచి తెలుసుకోవచ్చు.

ప్రజలు ముఖ్యంగా వ్యాపారస్థులు పై ప్రేడు మార్కులువున్న తూకాలమీద అమ్మకంచార్లు లాభాలు పొందేట్టు ప్రోత్సాహ పరచవద్దని విజ్ఞప్తి జేయబడుతున్నది ఇతర రాష్ట్రాలలోకన్న చాలా తక్కువ ధరలున్న యీ స్థితిని అదుపులో ఉంచటానికై తూకాలు కొలమానాల శాఖకు ప్రజా సహకారం అవసరం.

పొగాకు మొక్కలకు కొత్త ఎరువు

మాస్కో, అక్టో 18

గెలిల్లిన్ ద్రావకాలను వాడితే మొక్కలు బాగా ఏపుగా పెరిగి, చాల పెద్దపళ్ళు పండుతాయి. అవి మొక్క పెరుగుదలకు తోడ్పడి, అతి వేగంగా పూతపట్టి కాపు కాస్తుందని అనుభవంవల్ల రుజువైంది. ఈ ద్రావకాన్ని వుపయోగించితే పొగాకు మొక్కలు 6మీటర్ల ఎత్తుకు (సుమారు 20 అడుగులు) పెరుగుతాయి. ద్రాక్షపళ్ళ బరువు రెండింతలవుతుంది, తేయాకు కాపు 70 రెట్లు పెరుగుతుంది.

గెలిల్లిన్ ద్రావకాలను వుత్పత్తి చేసే కర్మాగారం సోవియట్ దేశములో, (కుర్గన్‌లో) నిర్మించబడుతూంది. ఇంతవరకూ తక్కువగా వుత్పత్తి అవుతున్న యీ ద్రావకాలు యీ కర్మాగారం నిర్మాణంతో వుత్పత్తి ఎక్కువవుతుంది.

వివిధభాషలు, మతాల వారి మధ్య సామరస్యం

సాధనకు కొండాలక్ష్మణ్ ప్రభృతుల ఉద్యమం

హైద్రాబాద్, అక్టో 18

ప్రజలలో భాషా, మత సామరస్యాన్ని పెంపొందించి వారిలో సెక్యులర్ దృక్పథాన్ని పెంపొందించడానికి రాష్ట్రంలో ఒక ఉద్యమం నిర్వహించబడుతుందని లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ నేటి ఉదయం తనయింట విలేఖరుల సమావేశం జరిపి వెల్లడించారు.

అస్సాంలో యిటీవల జరిగిన భాషా విషయకమైన కలతలను శ్రీ లక్ష్మణ్ ప్రస్తావించి అతరువాత కొందరు సమావేశమై వివిధ భాషలు, మతాల ప్రజలలో ఐక్యతను సాధించడానికి తగు కృషి చేయడానికొక ఉద్యమాన్ని ప్రారంభించాలని నిర్ణయించుకొన్నారన్నారు.

జాతీయ బ్రదర్‌హుడ్ పేరుతో ఉండే యీ ఉద్యమం రాజకీయ ప్రమేయం లేకుండా కొనసాగుతుందని ఆయనన్నారు.

నవంబర్ 1 న పంచాయితీ రాజ్య దినోత్సవ సందర్భంగా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాల్ని వీరు నిర్వహిస్తారు. ఈ ఉద్యమంలో చేరేవారికి సభ్యత్వ రుసుం ఏమీ ఉండదట. నిర్వాహకులే స్వంత ఖర్చులతో పనులు జరుపుతారట.

శ్రీ కొండా లక్ష్మణ్ అధ్యక్షుడుగా శ్రీమతి ఆలం కార్యదర్శినిగా ఒక అడ్‌హాక్ కమిటీ ఏర్పడింది.

లేఖావళి

అమరాబాదు- పల్లెలు

ఆర్యా!

ప్రాచీన చంద్రగుప్త పట్టణము అమరాబాదుప్రాంతమునందుఉన్నది. ఇది మన పురాతన వైభవము తెలుపుచు ఆంధ్రదేశపు నడిబొడ్డున శిథిలావస్థలో అమరాబాదు కురవలపై వన్యమృగములకు స్థానమైవున్నది. మనుష్యులెవరు అక్కడికి పోజాలరు. దాని సింహద్వారం మాత్రం మనకిప్పుడు కనబడుచున్నది. ఆ కోటలో యెన్నో పురాతన సామగ్రులు ఆ కాలపు విషయములను తెలుపునవి లభించవచ్చును. కనుక ప్రభుత్వము వారు తగుశ్రద్ధ వహించి పురాతత్వ శాఖద్వారా ఆ కోటను పరిశోధింపజేయవలసిన అవసరమున్నది.

అమరాబాదు ప్రాంతం చరిత్ర ప్రసిద్ధమయినదేక

తూర్పు పాకిస్తాన్‌కు కలిగిన నష్టం

ఢాక్కా, అక్టో 18

తూర్పు పాకిస్తాన్‌లో గత వారం తుఫాను మరియు ఉప్పెనవల్ల విపరీత నష్టానికు గురిఅయిన కోస్తాదీవులలో సహాయకార్యల జరుపుటకు తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్ సభ్యులవారు నియోగించబడినారు. ఈ దీవుల ప్రజలకు అంటువ్యాధుల నిరోధానికై వైద్య సౌకర్యాలు మరియు మంచి నీటి సరఫరా ఏర్పాట్లు చేయబడుతున్నవి.

సికింద్రాబాదునుండి పారిపోయిన డ్రైవర్ అరెస్టు

హైదరాబాద్, అక్టో 18

సోమయ్య అను సైకిలిస్టును అక్టోబర్ 7వ తేదీన రాత్రి సికింద్రాబాద్ క్లబ్ రోడ్డుపై అర్ధరాత్రి టక్కరిచ్చి పరారైన రాములు అను కారు డ్రైవరు నగర పోలీసులచే నిన్న అరెస్టు చేయబడ్డాడు. ఇన్‌స్పెక్టర్ శ్రీ జోసెఫ్, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బాబయ్య సహాయముతో కారును గాలించి తుదకు సైవ్యక్తిని అరెస్టు చేశారు. అతనిపై నేరారోపణ జరుగువరకు జామీనుపై విడుదల చేయబడ్డాడు.

రేపటి నుండి

అంజలీ పిక్చర్స్

సువర్ణ సుందరి

(తెలుగు)

తా॥ నాగేశ్వరావు, అంజలి, రాజసులోచన, రేలంగి.

జగత్ టాకీస్

సైదాబాద్,

ఆటలు: 3-15, 6-30, 9-30 గం॥

(Nima)

నేడే చూడండి!

మాంగల్యం

రాజశ్రీ రితేష్

తా॥ కాంతారావు, దేవిక, రామకృష్ణ, రాజనాల, రాజశ్రీ.

కమల్

హైద్రాబాదు.

అలంకార్

సికింద్రాబాదు.

ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్ గలదు.

మార్కండేయ - వరంగల్.

పిక్చర్ ప్యాలెస్ - నిజామాబాదు.

(Nima) —రాజశ్రీ విడుదల.


ఆకాశవాణి

* హైదరాబాద్ - ఎ *

405.4 మీ (740 కిలోసై)

గురువారం అక్టోబర్ 20

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భజన, 7-00 తె-వా, 7-15 విజయవాడ వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్కెట్ట్యూన్స్, 8-35 సుబద్ధ సంగీత్, 8-45 వేణువు:నిలయవిద్వాంసుడు, 9-15 రేడియో సంగీత్ సమ్మేళన్ (ఢిల్లీనుండి రిలే), 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 శ్రీ సంసార్ (ఉర్దూ), 1-30 రేడియో కళాశాల, (విజయవాడ నుండి రిలే), 1-50 తె-వా, 2-00 దీపావళి కామహత్వ- ప్రసంగము (హిందీ) 2-10 ఉ-వా. 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, పత్రికా సారసమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాఠీ క్రోతలకు, 7-00 తె-వా 7-15 షాయిర్‌కి జబాన్‌సే, స్వీయ కవిత (ఉర్దూ) 7-50 మధుర మణి అయ్యర్, (మద్రాస్ నుండి రిలే), 8-30 రేడియో న్యూస్ బిలీ, 8-40 హైద్రాబాద్ బి వలె, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 కె. పి. శివానందం, సి. ఆర్. శారద: వీణ, (విజయవాడనుండి రిలే) 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాదు - బి

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-30 శిక్షాళి గోవింద రాజన్ (తిరుచ్చి నుండి రిలే), 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాదు ఎవలె, 1-0 పి. కుమారస్వామి: వయొలిన్ 1-30 హైద్రాబాద్ ఎ వలె, 2-00 శాస్త్రీయ సంగీతం, 2-20 పి. కుప్పుస్వామి: వయొలిన్, 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 ఇంటింట ఆనంద దీపావళి రూపకము, రచన: సత్య, 7-00 తె. వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైద్రాబాద్ ఎ వలె, 8-30 రేడియో సంగీత సమ్మేళనం- (మదరాస్ నుండి రిలే), 9-00 అం-వా, 9-15 దివ్వెలవెలుగు దీపావళిపాటలు, నిర్వహణ: ఎమ్. జె. రావు, పి. విశ్వనాథం. 9-30 హైద్రాబాద్ ఎ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

* విజయవాడ *

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-3 శుభోదయము, ప్రసార విశేషాలు, కాంక్ష (వేదుల) పద్య పఠనము, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 షేక్ చిన్న మౌలా సాహెబ్: నాదస్వరం 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 సంగీత సమ్మేళనం, కీర్కాళి గోవిందరాజన్, (తిరుచ్చినుండి రిలే), 9 30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, (హైద్రాబాద్ నుండి రిలే), 1-00 షేక్ చిన్న మౌలా సాహెబ్: నాదస్వరం, 1-30 యూనివర్సిటీలకు 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె- వా; 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సంగీత సమ్మేళనంమధురమణిఅయ్యర్ (మద్రాసు నుండి రిలే,) 9-00 అం-వా, 9-15 దీపావళిపాటలు, (హైద్రాబాద్ నుండి రిలే), 9-30 సంగీత సమ్మేళనం- కె. పి. శివానందం, సి. ఆర్. శారద: వీణ పేలటూర్ రామచంద్రన్: మృదంగం 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాధారణ లోహాలకై భూగర్భపరిశోధనలు

ఆంధ్రప్రదేశ్ గని ప్రాంతంలో పరిశోధనలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 18

రాజస్థాన్‌లో ఖేతిరి, దరీబో, ప్రతాపన్‌గఢ్, జవార్ ప్రాంతాలూ, బీహారు రాష్ట్రంలో సింగ్‌భం జిల్లాలో సహా దేశంలో రాగి, సీసం, తుత్తునాగం లభించే ముఖ్యమయిన ప్రాంతాలలో భారత భూగర్భ పరిశోధక డ్రిల్లింగ్ కార్యక్రమాలనూ, పూర్తి వివరాలతో భూగర్భ పటాల తయారీ కార్యక్రమాన్ని ప్రారంభించింది.

ఇతోధికంగా యీ కృషిని నిర్వహించేందుకుగాను భారత భూగర్భ సర్వే శాఖలో సాధారణ లోహాల విభాగం ఏర్పాటు చేయబడింది.

దరీబో, ఖేతిరి ప్రాంతాలలో రాగిగనులున్నాయేమో తెలుసుకునేందుకు భారత గనులశాఖ వరుసగా 1957 మార్చిలోనూ, ఏప్రిల్ లోనూ పరిశోధన ప్రారంభించింది. ఇంకా సాగుతోంది. సగటున 0.6 శాతంరాగి లోహంగల 2.84 కోట్ల మెట్రిక్ టన్నుల రాగి ఖనిజం లభించగలదని ఆ శాఖ జరిపిన పరిశోధనలవల్ల నిరూపితమైంది.

ఆంధ్ర ప్రదేశ్‌లో గని ప్రాంతంలో కూడా యీ సంవత్సరమే రాగిగనుల కోసం అన్వేషణ ప్రారంభమైంది. యింకా అది కొనసాగుతోంది.

సాలుకు 8500 టన్నుల ఎలక్ట్రాలిటిక్ రాగిని ఉత్పత్తి చేసేందుకు కలకత్తాలోని భారత రాగి కార్పొరేషనుకు లైసెన్సు మంజూరు చేశారు.

శ్రీటాండన్ హిందీసేవ

రాష్ట్రపతిచే అభినందన గ్రంథ సమర్పణ

న్యూఢిల్లీ, అక్టో 18

హిందీ భాషోద్యమానికి శ్రీ పురుషోత్తందాస్ టాండన్ చేసిన కృషిని ఉగ్గడిస్తూ ప్రచురింపబడిన వెయ్యిపుటల గ్రంథాన్ని ఒక దానిని ఆయనకు రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ ఈ నెల 28 వ తేదీన సమర్పించగలరు

హిందీ సాహిత్య సమ్మేళన్ ఢిల్లీ శాఖవారు సిద్ధంచేసిన ఈ గ్రంథం శ్రీ టాండన్ నివాస పట్టణమైన అలహాబాద్‌లో అతనికి సమర్పించబడును.

ఈ గ్రంథం అమ్ముటద్వారా పోగయ్యే డబ్బుతో "టాండన్ హిందీ భవనం" నిర్మింపబడునని సమ్మేళన్ ప్రతినిధి ఒకరు పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

పార్టీ ప్రచారం చేసినందుకు లెక్చరర్ తొలగింపు

త్రివేంద్రం, అక్టో 18

రాష్ట్రంలో గత సాధారణ ఎన్నికలు జరిగినపుడు ఒక రాజకీయపార్టీకి ప్రచారం చేసిన నేరంపైన స్థానిక లా కళాశాలలోని ఒక పార్టు టైమ్ లెక్చరర్ ఉద్యోగం నుండి తొలగింపబడినాడు. ఈ విషయంలో విచారణ జరుగుచుండిన కాలంలో ఆయన తాత్కాలికంగా తొలగింపబడియుండిరి.

అట్టి ఆరోపణలు యథార్థమైనవని దర్యాప్తువల్ల తేలినదని ప్రభుత్వ ఉత్తర్వులో పేర్కొనబడినది.

కాశ్మీరులోనిర్బంధోచిత విద్యకు రు. 169కోట్లు కేటాయింపు

శ్రీనగర్, అక్టో 18

రాష్ట్రంలో సార్వజనీన విద్యను లేదా 6 మొదలు 11 ఏండ్ల వయస్సుగల బాలబాలికలకు నిర్బంధోచిత విద్యను తృతీయ ప్రణాళికలో ప్రవేశపెట్టుటకు కాశ్మీర్ ప్రభుత్వం రు.169 కోట్లను కేటాయించనున్నది.

తృతీయ ప్రణాళిక కాలంలో దాదాపు 3 వేల ప్రాథమిక పాఠశాలలు తెరువబడును. అట్టి పాఠశాలలు సక్రమంగా నిర్వహించబడుటకు కావలసిన 8150 టీచర్లకు ఆ కాలంలో శిక్షణ ఒసగబడును

ఆంధ్రప్రదేశ్ రాఫిల్ సంఘ ఎన్నికలు

హైదరాబాద్, అక్టో 18

ఆంధ్రప్రదేశ్ రాఫిల్ అసోసియేషన్ అధ్యక్షులుగ 1960-61 కొరకు మొన్నటి సర్వసభ్య సమావేశములో శ్రీ యస్. వి. జగన్నాథరావు (జటప్రోలు) ఎన్నుకోబడ్డాడు. అదే సమావేశమందు శ్రీ పి. జి. రెడ్డి ఉపాధ్యక్షులుగ, శ్రీ టి. వి. రాజేశ్వర్ కార్యదర్శిగ, శ్రీ ప్రతాప్ సింగ్ సంయుక్త కార్యదర్శిగ, శ్రీ పి. ఐ. రెడ్డి కోశాధికారిగ, శ్రీ వి. యస్. కళ్యాణరావు ఎక్స్-ఆఫీషియో ఉపాధ్యక్షులుగ మరియు యితరులుగురు కార్యవర్గ సభ్యులుగ ఎన్నుకోబడ్డారు. గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ ప్రధాన పోషకులుగను, ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య పోషకులుగను ఉండుటకు కోరబడెదరు.

నంగల్ డామ్

చండీఘర్, అక్టోబర్ 18

నంగల్ డామ్ యొక్క చెడిపోయిన ఉక్కు గేటునుండి సత్లజ్ నదిలోనికి ప్రవహించే నీరు క్రమంగా తగ్గించబడినది. తొలుత 2 వేల క్యూసెక్కుల నీరు ఈ గేటు గుండా ప్రవహించేది. ఇప్పుడది మూడు వందల క్యూసెక్కులకు తగ్గినది.

పత్రికలపై కంట్రోలు విధించాలనే బిల్లు

అస్సాం అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యుల తీవ్ర విమర్శ

షిల్లాంగ్, అక్టోబర్ 18

అత్యవసర పరిస్థితులలో పత్రికల అధికారాల్ని కంట్రోలుచేసే అస్సాం ప్రత్యేకాధికారాల బిల్లు పై రాష్ట్ర శాసన సభలో నిన్న జరిగిన చర్చలో ప్రజా సోషలిస్టు, కమ్యూనిస్టు, తదితర ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

ఆ బిల్లును ప్రజాభిప్రాయానికి నివేదించాలని వారు సూచించారు. అక్టోబర్ 23 న నివేదిక సమర్పించాలని కోరుతూ బిల్లును సెలక్టు కమిటీకి నివేదించాలని ప్రభుత్వం ప్రతిపాదించినది.

అశాంతర పరిస్థితులలో పత్రికలు అధికార వార్తల్నే ప్రచురించేటట్లు సెన్సార్‌షిప్ ఉండాలని ఆ బిల్లు పేర్కొంటున్నది.

ధన్వాడ సమితి బ్లాక్ అధ్యక్షుని ఎన్నిక

మహబూబ్‌నగరం, అక్టో 18

ధన్వాడ పంచాయత్ సమితి బ్లాక్ ఏర్పాటయినసందర్భంగా జరిగిన ఎన్నికలో ధన్వాడ సర్‌పంచ్ శ్రీ సి నర్సిరెడ్డి అధ్యక్షుడుగా ఎన్నికయినారు.

జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. రామచంద్రారెడ్డి (ఎం.ఎల్.సి), శ్రీ డి. మురళీధరరెడ్డి (ఎం.ఎల్.ఏ) ఆయనను అభినందించారు.

13 వేల రూపాయల ఖర్చుతో రేకొండవద్ద నిర్మించబడనున్న ఆమ నివారణరోడ్డుకు శ్రీ నర్సిరెడ్డిప్రారంభోత్సవము జరిపారు.

భిలాయ్ ఉక్కుఫ్యాక్టరీ

నాల్గవకొలిమి పనిప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబర్ 18

భిలాయ్‌ఉక్కు ఫ్యాక్టరీలోనినాల్గవ కొలిమి పని ప్రారంభించింది. ముడి సరుకులు కొలిమిలో శుక్రవారము రాత్రి వేశారు. మొన్న ఉదయము మొదటి దఫాగా ఆకొలిమిలో ఉక్కు తయారైంది. ఈకొలిమి రోజుకు 500 టన్నులఉక్కును ఉత్పత్తిచేస్తుంది, సాలుకు 10 లక్షల టన్నుల ఉక్కును తయారుచేసే ఆరు కొలుములుఅఫ్యాక్టరీలో వుండగలవు. మిగిలిన రెండూ వచ్చే జనవరికి సిద్ధం చేయబడతాయి.

ఉక్కు కరిగే యంత్రాగారంలోని మిక్సర్ కూడా నిన్ననే పని ప్రారంభించింది. దాని ఉత్పత్తిశక్తి 1300 టన్నులు.

మైసూరు-మహారాష్ట్ర సరిహద్దు తగాదా

కొల్హాపూర్, అక్టో 18

మహారాష్ట్ర-మైసూరు రాష్ట్రాల మధ్య ఉత్పన్నమయిన సరిహద్దు వివాద పరిష్కారానికై కొల్హాపూర్‌లో నవంబర్ 1 వ తేదీనుండి సత్యాగ్రహాన్ని జరుప సంయుక్త మహారాష్ట్ర సమితి నిర్ణయాన్ని తీసుకున్నది. ఈనిర్ణయాన్ని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చ్యవన్ విమర్శించారు.

లండన్‌కు నేపాల్ రాజదంపతుల రాక

లండన్, అక్టో 18

నేపాల్ రాజదంపతులు నాలుగు దినాల పర్యటనకై నిన్న లండన్ చేరగా ఘన స్వాగతం ఇవ్వబడింది. వీరు ప్యారిస్‌నుండి ఇక్కడికివచ్చారు.

గాట్విక్ విమానాశ్రయం నుండి లండన్‌కు రైలులో నేపాల్ రాజదంపతులు రాగానే ఎలిజబెత్ రాణి ఆమె భర్త ఎడింబరో ప్రభువు స్వాగతము చెప్పారు. ఎలిజబెత్ రాణి చాలాసాధారణ దుస్తులు ధరించింది; నేపాల్ రాజదంపతులు ఖరీదైన రాజోచిత భూషణాలూ దుస్తులూ ధరించారు.

స్టేషన్‌లో స్వాగతానికి మార్గరెట్ రాకుమారి, ఆమె భర్త, ప్రధానిమాక్మిలన్ కూడా హాజరయ్యారు

తరువాత నేపాల్ రాజదంపతులు బకింగ్‌హాం ప్యాలెస్‌కు వెళ్ళారు.

పోస్టు అండ్ టెలిగ్రాఫ్స్ నేషనల్ ఫెడరేషన్

కొత్తఢిల్లీ, అక్టోబర్ 13

పోస్టు అండ్ టెలిగ్రాఫ్స్ నేషనల్ ఫెడరేషన్ ప్రతినిధి వర్గం కేంద్ర హోంమంత్రి పండిత్ పంత్‌ను నిన్న కలసి ఈ మధ్య కొన్నాళ్ళక్రితం జరిగిన కేంద్ర ఉద్యోగుల సమ్మె సందర్భంలో డిస్‌మిస్ లేక సస్పెండ్ చేయబడిన వారిని తిరిగి ఉద్యోగాలలోనికి తీసుకొనవలసినదిగా కోరినది.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం

సిద్దంబర్ బజారు, ఫోన్ నెం. 4890

హైద్రాబాద్, అక్టోబర్ 18

బంగారం	188-12-0
ఆర్నోక్ ఛిప్	184-0-0
సవరన్	87-0-0
వెండి 100 తు॥	220-0-0
చిల్లర	2-4-0

హోటలుపనివారలకు కనీస వేతనాలు

నిర్ణయానికై కమిటీ నియామకం

హైద్రాబాద్, అక్టోబర్ 18

హోటళ్లు,భోజనశాలలలో పనిచేసే వారికై కనీసవేతనాలను నిర్ణయించేందుకు ఈ క్రింద పేర్కొన్న సభ్యులతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది:-

ఫ్యాక్టరీల చీఫ్ ఇన్‌స్పెక్టరు ఆంధ్రప్రదేశ్ హైదరాబాదు (అధ్యక్షుడు), ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టరు హైదరాబాదు. కార్మికశాఖ అసిస్టెంటు కమీషనరు. (పారిశ్రామిక సంబంధాలు) హైద్రాబాదు. హైద్రాబాదు హోటలు యజమానులు మిఠాయి దుకాణాలవారి సంఘం అధ్యక్షుడు, హైద్రాబాదు. ఆంధ్రప్రదేశ్ హోటళ్ళ సంఘం అధ్యక్షుడు, 93 సరోజనీదేవి రోడ్డు, సికిందరాబాదు. శ్రీ హెచ్. టి. వాసుదేవరావు, విజయవాడ మోడరన్ కేఫ్ యజమాని, వరంగల్ హోటలు పనివారల సంఘము అధ్యక్షుడు, హోటలు పనివారల సంఘం కార్యదర్శి. బకింగుహామ్ పేట, విజయవాడ-2. ఉస్మానియా విశ్వవిద్యాలయం కేఫేరియా స్టోర్స్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, హైద్రాబాదు. దుకాణములు, వ్యాపార సంస్థల ఇన్‌స్పెక్టరు, సోమాజీగూడ హైద్రాబాదు (కార్యదర్శి).

ఈరకము పనులకు సంబంధించిన పూర్తి భోగట్టా సేకరించే నిమిత్తము ఈసంఘంవారు రెండు రకాల ప్రశ్నావళి పత్రాలు జారీచేశారు. వీటి ప్రతులను కమిటీ కార్యదర్శి వద్దనుంచి పొందవచ్చును.

ఈకమిటీవారి తొలి సమావేశము విజయవాడలో 1960 అక్టోబరు 29, 30 వతేదీలలో జరుగుతుంది. ఈకమిటీ ముందు సాక్ష్యం ఇవ్వదలిచిన లేదా పత్రాలు సమర్పించదలచిన వ్యక్తులు పై రెండురోజులలో ఉదయము 11 గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎప్పుడైనా విజయవాడ బకింగ్‌హామ్ పేటలోని ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టరు కార్యాలయంలో యీ సంఘంవారిని కలుసుకోవచ్చును.

లక్నో వద్ద సహాయతా చర్యలపూర్తి

సైన్యం ఉపసంహరణ

లక్నో, అక్టోబర్ 18

లక్నో మరియు దాని పరిసరాలలో వచ్చినట్టి వరదల సందర్భముగా సహాయతా చర్యల నిర్వహణకు రప్పించబడిన సైన్యం నిర్ణీత కార్యక్రమం పూర్తి అయినందున ఉపసంహరింప బడినది.

6 వ సంయుక్త వారం

పి. వి. వి. యస్. యమ్.

వారి

భళ్లివిక్రమార్క

తా॥ యన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, కాంతారావు, రేలంగి, బాలకృష్ణ, అంజలి, గిరిజ, సంధ్య, కుచిలకుమారి, రీటా.

దీపక్ మహల్

హైద్రాబాద్.

అజంతా

సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

రాజరాజేశ్వరి - వరంగల్

శ్రీ ప్రభాత్ - నిజామాబాదు

ఉన్నత తరగతులకు అడ్వాన్సు బుకింగ్

— అమర్ పిక్చర్స్ విడుదల.

(Nima)

వేటకాడుకనుగొన్న ఖనిజం

మాస్కో, అక్టోబర్ 18

సైబీరియాలో ఒలోమిన్ అనే ఒక వేటకాడు వేటకు వెళ్ళి అడివిలో ఒక ఎలుగుబంటిని వెంబడించాడు. కొంత దూరం వెళ్ళేక ఒక నది వొడ్డున, విశ్రాంతికోసమై నేలకూలిన ఒక చెట్టు మానుమీద కూర్చున్నాడు. సిగరెట్టు ముట్టించి, తనుఎటువెళ్లాలో తెలుసుకునేందుకు జేబులోంచికంపాస్ (దిక్సూచి) తీశాడు. కంపాస్‌ముల్లు తాను కూర్చున్న చెట్టు మొదలు వేపుకే సూచించింది. వేటకాడు అక్కడేమున్నదో అని చూడగా, నల్లగా గోధుమ రంగుగా వున్న ఒక రాయి కనిపించింది. అతడు దానిని తీసుకుపోయి భూగర్భ శాస్త్రజ్ఞులకిచ్చాడు. వేటకాడు బరన్ మేగ్నైట్ లోహనిక్షేపాన్ని కనుగొన్నాడని వాళ్ళు తేల్చి చెప్పారు. ఈ రాయిలో 60శాతం ఇనుము వుందట.

అభిమానులందరికి దీపావళి అభినందనలు

డబ్బు మిగల్చటానికి ప్రతేది ఇంటివద్దనే కుట్టండి

ఉషా

కుట్టు యంత్రము

తయారు చేయు వారు

ది మై ఇంజనీరింగ్ వర్క్స్

కలకత్తా

హైదరాబాదు కొరకు సోల్ ఏజెంట్లు

నాథూ లాల్ జీ

రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్ (ఫోన్ 6415)

గర్ హౌండ్రి హైదరాబాదు-ద (ఫోన్: 5118)

ప్రతి ముఖ్యపట్టణము, జిల్లాలో ఏజెంట్లు

మహాత్మాగాంధీరోడ్ సికింద్రాబాదు. | నిజాంషాహీరోడ్ హైద్రాబాదు.

(A. A)

రూప

6 బి. హెచ్. పి. క్రూడ్ ఆయిల్ ఇంజన్

మహారాష్ట్ర మరియు గుజరాత్ ప్రభుత్వముచే తాగైజాబితా అంగీకరించబడినది.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

BOMBAY MERCANTILE CORPORATION

211, Nagdevi Street, P. O. Box No. 3067, BOMBAY-3.

కావలెను

ఆంధ్ర, మైసూరు రాష్ట్రములలో డిస్ట్రిబ్యూటర్లు.

ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లీషులో చేయండి.

ప్రేమ, త్యాగముల అద్భుతముగా చిత్రించిన మహత్తర కథావస్తువు!

కె. ఆసిఫ్స్

మొగల్-ఎ-ఆజం

సంగీతం: నౌషాద్.

11 వ సంయుక్త వారం

ప్యాలెస్ — హైద్రాబాదు

ప్యారడైజ్ — సికింద్రాబాదు

నేడు 3 ఆటలు: 3-00, 6-30 మరియు 9-45 గం॥

గమనిక:- ప్యారడైజ్ టాకీసు, సికింద్రాబాద్‌లో స్త్రీలకు ప్రత్యేక యేర్పాటులు గలవు.

(Bahar) —కె మిసి విడుదల.

21-10-60 (శుక్రవారము) సా॥ 3-30 నుండి

విడుదల

ఎన్నడూ కనీ వినీ ఎరుగని అసమాన గాథా చిత్రము.

శ్రీ విశ్వభారతీ ఫిల్మ్స్: "బర్సాత్‌కిరాత్"

తా: మధుబాల, భారత్‌భూషణ్, శ్యామ, చంద్రశేఖర్, కె.ఎన్. సింగ్, మీర్జా ముషర్ఫ్.

దర్శకత్వం: పి. ఎల్. సంతోషి. సంగీతం: రోషన్.

అశోక్ & మనోహర్

హైద్రాబాదు. సికింద్రాబాదు.

(Trupix) విజయా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

8 వ సంయుక్త వారం

దీపావళి సంతోష సమయమున వినోదముకొఱకు తప్పక చూడవలసిన ఉత్తమ చిత్రము

అశ్వరాజ్ వారి

దీపావళి

(నరకాసుర వధ)

తా॥ ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, సావిత్రి

సాగర్ — హైద్రాబాదు

చిత్రా — సికింద్రాబాదు

లక్ష్మి — వరంగల్

నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

(Nima) —పూర్ణా విడుదల.

ప్రకటన

ఇందుమూలకంగా సర్వ మిత్రులకు తెలియజేయుడము ఏమనగా, మహబూబు నగరము ఏగూరు చంద్రయ్య గారు చనిపోయినారు. వారి స్థిరచరాస్తులను గురించి వ్యాజ్యము చేయబడును. ఈ లోపల ఎవరేకాని, బాదెపల్లి మరియుమహబూబు నగరములో ఉన్న ఆస్తులను కొన్నయడల నష్టపడవలసి యుండును.

ఇట్లు
సుఖదాదేవి
వ॥ ఏగూరి చంద్రయ్య

రేడియో సంగీత సమ్మేళనం వేళలు మార్పు

న్యూఢిల్లీ, అక్టో 18

రేడియో సంగీతసమ్మేళనం నాల్గవ వాటి కార్యక్రమం సప్రూ భవనంలో అక్టోబరు 19 వ తేదీన సాయంత్రము 6 గంటలకు గాక 9-30 గంటలకు ప్రారంభమౌతుంది.

శ్రీ నిస్సార్ హుస్సేన్ ఖాన్, లక్నో గాత్రం, శ్రీ వి. జి. జాగ్ వయోలిన్ శ్రీ సాదిక్ అలిఖాన్ వీణ కచ్చేరి వుంటుంది. బొంబాయికి చెందిన పాలిని నర్వేకర్ తొలిసారిగా రేడియో సంగీత సమ్మేళన కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు	అక్టోబర్	18
ప్రారంభము	31	31
ముగింపు	31	29

రాకపోకలు

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి, అక్టోబరు 21వ తేదీ సాయంత్రము బయలుదేరి విశాఖపట్టణం వెడతారు. అక్టోబర్ 23వ తేదీ సాయంత్రము హైదరాబాదుకు తిరిగి వస్తారు.

హోంశాఖా మంత్రి శ్రీ మందుముల నరసింగరావు అక్టోబర్ 22 వ తేదీ ఉదయం బయలుదేరి నల్గొండ జిల్లా యాదగిరి గుట్ట వెడతారు. ఆ మర్నాడు సాయంత్రం రాజధానికి చేరుకుంటారు.

ధర్మాదాయాలు, సహకారశాఖా మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి అక్టోబరు 21 వ తేదీ రాత్రి బయలుదేరి విజయవాడ వెడుతారు. అక్టోబరు 24వ తేదీ ఉదయం హైద్రాబాదుకు తిరిగి వస్తారు.

పంచాయతీ రాజ్యం

నవంబర్ 1 న వార్షికోత్సవాలు

హైద్రాబాద్, అక్టో 17

ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్యాన్ని ప్రవేశపెట్టి సంవత్సరం ముగుస్తోంది. ఈ సందర్భం పురస్కరించుకొని నవంబరు 1న ఆంధ్ర ప్రాంతంలోని షెడ్యూల్డు ప్రాంతాలు తప్ప రాష్ట్రంలోని అన్ని పంచాయతీలలోనూ, ప్రతిజిల్లా ముఖ్యపట్టణములోనూ వార్షికోత్సవాలుజరుపబడుతవి.

జిల్లా ముఖ్యపట్టణాలలో ఈ ఉత్సవాలు సాయంత్రం బహిరంగసభ. ఆ తర్వాత సాంస్కృతిక ప్రదర్శనల రూపంలో జరుగుతాయి. గ్రామాలలో జరిగే ఉత్సవాలలో శ్రమదానం కూడ ఒక భాగంగా ఉంటుంది. ఈ సందర్భంలో చేపట్టే పనిలో మంచినీటి సరఫరా, చిన్ననీటి వనరులు. రోడ్డు, పాఠశాల భవనం, లేక ఉచిత మధ్యాహ్నభోజన కార్యక్రమం ప్రారంభంలాంటి పథకంలో కండపుష్టిగల ప్రతిఒక్కరూ పాల్గొనేట్టు ప్రోత్సాహ పరచాలి. ఈ రకంగా ప్రారంభించిన పనులు రెండు మూడు నెలలలో పూర్తిచేయవలెను. మంచినీటి సరఫరాకు సంబంధించిన పనులు మాత్రం అంతకంటే ఎక్కువకాలం తీసుకోవచ్చు.

ఇవిగాక జిల్లా ముఖ్యనగరాలలో ప్రదర్శనలు, మరికొన్నిచోట్ల ప్రాంతీయ ప్రదర్శనలు ఏర్పాటుచేయతలపెట్టబడినవి. ఆ రోజు పత్రికలలో ప్రత్యేక అనుబంధాలు ప్రచురించబడుతవి. "ఆంధ్రప్రదేశ్" పత్రిక పంచాయతీ రాజ్యంపై ప్రత్యేక సంచికగా కొనిరాబడుతుంది. కరపత్రాలు, పోస్టర్లు అన్నిచోట్లా పంచిపెట్టబడుతవి. ఆరోజు వేడుకగా జరుపుకోమని పాఠశాలలకు కూడ ఆదేశాలు ఇవ్వటం జరిగింది.

నల్లగొండ జిల్లాలో కమ్యూనిటీ రేడియో సెట్లు

నల్లగొండ, అక్టో 18

వర్తమాన సంవత్సరములో నల్లగొండ జిల్లాలో 65 కమ్యూనిటీ రేడియో సెట్లను వివిధ గ్రామాలలో నెలకొల్పుటకు నిర్ణయించబడినది. వర్తమాన సంవత్సరములో రాష్ట్రములో 1880 రేడియో సెట్లు అవసరమని శ్రీ డైరెక్టర్ జనరల్ సప్లయిస్ అండ్ డిస్పోజల్స్‌ను కోరనైనది. కాని మరి 500 రేడియో సెట్లు అదనముగాకూడా కోరబడినవి. ఈ విషయాన్ని శ్రీ కె. వి. నర్సింహం అసిస్టెంట్ రేడియో ఇంజనీయర్ తెలుపుచూ ఈ విధముగా నన్నారు. జిల్లాలో పంచవర్ష ప్రణాళికా కార్యక్రమము క్రింద 193 కమ్యూనిటీ రేడియో సెట్లు నెలకొల్పబడినవన్నారు. వర్తమాన సంవత్సరములో 37 కమ్యూనిటీ రేడియో సెట్లు నెలకొల్పాలని యింతవరకు వినతులు వచ్చినవన్నారు. ప్రజానీకము సబ్సిడీ రేట్లపై అమ్మబడే రేడియోలను కొనుక్కొని వాటిని ప్రజలు ఉపయోగపరచుకొనగలరనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

నరసన్న పల్లెలో సర్వోదయ మాసం

బద్వేలు, అక్టో 18

బద్వేలు తాలూకా నరసన్నపల్లె గ్రామదాన గ్రామంలో 18-9-60వ తేదీనుండి 2-10-60 వ తేదీవరకూ సర్వోదయ మాసము జరుపబడింది. 18-9-60 వ తేదీన ఖాదీ విద్యాలయం విద్యార్థులు, సర్వోదయ కార్యకర్తలు, గ్రామస్థులు, ప్రభాత ఫేరీలో పాల్గొన్నారు. తదుపరి గ్రామ పారిశుద్ధ్యం జరుపబడింది. విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీ కె. సి. వీరారెడ్డి, ఎం. నరసింహాచారిగారలు గ్రామపారిశుద్ధ్యంగూర్చి సర్వోదయ మాస విశిష్టతను గూర్చి మాట్లాడారు.

గ్రామసహాయక కె. నరసింహులుగారు సర్వోదయ పాత్రలోని పవిత్రమైన భావాన్ని విశదీకరించారు.

అక్టోబరు 2 వ తేదీవరకూ ఖాదీ విద్యాలయ విద్యార్థులు కార్యకర్తలు పాదయాత్రలు జరుపుతూ భూదాన గేయాలు ఆలపిస్తూ ప్రచారంచేశారు. అక్టోబరు 2వ తేదీతో సర్వోదయ మాసం ముగింపబడింది.

ఆకాశవాణి సంగీతపోటీ విజేతలు

న్యూఢిల్లీ, అక్టో 18

బ్రాడ్‌కాస్టింగ్ భవనంలో యీ నెల 10 వ తేదీన ప్రారంభమైన ఆకాశవాణి హిందూస్థానీ సంగీత తుదిపోటీ 14న ఆఖరయింది. ఢిల్లీలో యీ తుది పోటీలో పాల్గొనడానికి 64 మంది అభ్యర్థులు అర్హత సంపాదించుకున్నారు. 15 మందికి బహుమతులు లభించాయి. బాలుర లలిత శాస్త్రీయ గాత్ర సంగీత పోటీలో ఎవరూ పాల్గొనలేదు.

క్రింది అభ్యర్థులకు బహుమతులు లభించాయి:-

శాస్త్రీయ గాత్ర సంగీతం:- బాలికలు-ప్రథమ: కుమారి రాజ్‌కువార్ లోఖాండే, పూనా, ద్వితీయ:కుమారి గీతా మెహ్రో, జలంధర్, బాలురు-ప్రథమ: దయానంద జి. గాంధర్వ, బరోడా, ద్వితీయ: జగజిత్ సింగ్ ధీమాన్, జలంధర్. లలిత శాస్త్రీయ గాత్ర సంగీతం:- బాలికలు: ప్రథమ: కుమారి మంజూ ఘోష్, కలకత్తా, ద్వితీయ: కుమారి రామసేన్, పాట్నా, ధ్రువపద్, ధమర్:- ప్రత్యేక బహుమతి: కుమారి మణిమంజూషబోస్, కలకత్తా, వాద్య సంగీతం:- సరోద్:- ప్రథమ: కుమారి జరీన్ సొరాబ్ దారూవాలా, బొంబాయి, సితార్: ద్వితీయ: శ్రీఅమలేందు చౌధరి, కలకత్తా, వాద్య సంగీతం:-వైలిన్-ప్రథమ: శ్రీవి.ఆర్. సోనేనే, పూనా, వాద్య సంగీతం:- తబలా- ప్రథమ: శ్రీ జమీర్ అహమ్మద్, ఢిల్లీ, ద్వితీయ: శ్రీ విజయ నారాయణ్ ఇందూర్కర్, బొంబాయి, వాద్యసంగీతం:- (ఫఖవాజ్-ప్రత్యేక):- ప్రత్యేక బహుమతి: శ్రీ పురుషోత్తమ చంద్రకాంత్ రాజవైద్య (ఫఖ్ వాజ్), ఇందోర్, బృందగానం:- (హిందూస్థానీ రాగాలపై) ద్వితీయ బహుమతి: జితేంద్రశర్మ బృందం, ఢిల్లీ. బృందగానం (జానపద రాగాలపై) ద్వితీయబహుమతి: శరత్‌చంద్ర బావన్ బృందం, బొంబాయి.

టాగూరు శత జయంత్యుత్సవాలు

మెసర్స్ సింప్సన్ కంపెనీ 25వేల విరాళం

న్యూఢిల్లీ, అక్టోబర్ 18

రవీంద్రనాథ్ టాగూరు శత జయంత్యుత్సవ సంఘము ఉపరాష్ట్రపతి భవనములో నిన్న సమావేశమైంది. ఆ ఉత్సవ సంఘం అధ్యక్షుడు ప్రధానమంత్రి శ్రీ జవహర్ లాల్ నెహ్రూ ఆ సమావేశానికి అధ్యక్షత వహించారు. టాగూరు శతజయంత్యుత్సవాల విషయములో స్వదేశములోనూ, విదేశాలలోనూ ఇంతవరకూ జరిగిన కృషిని సమీక్షించారు.

కోశాధికారి డాక్టరు బి. గోపాల రెడ్డి మద్రాసులోని మెస్సర్సుసింప్సన్ కంపెనీ తరపున శ్రీ అనంతరామ కృష్ణన్ నుంచి కంపెనీ వాగ్దానంచేసిన 50,000 రూపాయల విరాళంలో మొదటివాయిదా మొత్తం 25,000 రూపాయలు స్వీకరించారు.

ఖాదీ అభివృద్ధికి సమాలోచనలు

కందిమల్లయ్యపల్లె, అక్టో 18

కందిమల్లయ్యపల్లె మఠం విద్యాలయములో 10 వ తేదీన స్థానిక ఖాదీ కార్యకర్తల సమావేశం జరుపబడింది. సమావేశంలో ఖాదీ స్పెషల్ ఆఫీసరు శ్రీ కె. వెంకట్రాముడుగారు, నవనిర్మాణ సమితి కార్యదర్శి శ్రీ వి. వీరబ్రహ్మంగారు, శ్రీ బి.కె. రామారావుగారు, శ్రీ మునిస్వామి, విద్యాలయ అధ్యాపకులు, స్థానిక ఖాదీ కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ వెంకట్రాముడుగారు పడుకునూలు అభివృద్ధికి తీసుకొనవలసిన తక్షణ చర్యల గూర్చి మాట్లాడారు. ఖాళీ సమయంలో రాట్నము పడికే అలవాటును నేర్పడంవల్ల ఆర్థికోన్నతితోపాటు కర్తవ్య నిష్ఠకూడ కలుగుతుందని అందుకై ప్రతి కార్యకర్త ఖాదీ అభివృద్ధికి కృషిచేయవలసిందని కోరారు.

శ్రీ వి. వీరబ్రహ్మంగారు కమీషను వారు మంజూరు చేసిన పథకము యొక్క వివరాలు, లక్ష్యాల గురించి మాట్లాడారు. శ్రీ బి.కె. రామారావుగారు అభివృద్ధికి తగు సూచనలు చేశారు. రాట్నము సరఫరాచేసిన పిదప రాట్నము ఎల్లపుడూ చలనావస్థలో ఉండటానికి ప్రయత్నించాలని కోరారు.

నిజాంకళాశాల తెలుగుసారస్వత సమితికి ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య

ఈనెల 18 వ తేదీన మధ్యాహ్నం సాలార్ జంగ్ హాలులో ప్రారంభోత్సవంచేశారు విద్యార్థులు రాజకీయాల్లో పాల్గొనగూడదని భావి భారత పౌరులైన విద్యార్థులు తమ బాధ్యతలను చక్కగా గుర్తించిమెలగవలెనని, మాతృభాష యెడల తగు శ్రద్ధవహించాలని ఆయన అన్నారు.

సమితి అధ్యక్షుడు వై. రామోదరరావు ఈసమావేశానికి అధ్యక్షత వహించారు. కార్యదర్శిశ్రీపి. రాఘవ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

పాకిస్తాన్‌లో ఇంధన తైల అన్వేషణ

సోవియట్ యూనియన్‌తో త్వరలో ఒప్పందం

రావల్పిండి, అక్టోబరు 18

పాకిస్థాన్ సహజసంపదలు విద్యుచ్ఛక్తి ఇంధన తైల మంత్రి ఎ.బుట్టో నాయకత్వంలో వచ్చేనెల మాస్కోకు ఒక ప్రతినిధివర్గం బయలుదేరుతున్నది. ఇది పాకిస్థాన్ ఇంధనతైల అన్వేషణకై సోవియట్ ప్రభుత్వంఇవ్వనున్న సహాయాన్ని చర్చించి ఒకఒప్పందాన్ని రూపొందించుకొనగలదు.

పాకిస్తాన్‌లోని సోవియట్ రాయబారి పత్రికా ప్రతినిధులకుతుఅంశాన్ని తెలిపారు. ఇండియా సోవియట్ యూనియన్‌లమధ్య ఇంధన తైల అన్వేషణకై జరిగిన ఒప్పందంలాంటిదే పాకిస్తాన్ సోవియటు యూనియన్‌లమధ్య రూపొందించబడగలదు. సోవియటు ఇచ్చే సహాయం ఆదేశంనుండి యంత్ర సామగ్రి కొనుగోలుకు సోవియటు సాంకేతిక నిపుణుల వేతనాలకు పాకిస్థానీయులకు శిక్షణసౌకర్యాల కల్పించుటకు వినియోగించుకొనబడుతుంది. సోవియటు రష్యా పాకిస్తాన్‌కుకావల సినంత గ్రేజ్‌ను ఇతర బూర్జ్రికెంట్సును సరఫరాచేయగలదు.

ఫొటోగ్రఫీలో ఉపయోగించే కొత్త రసాయనికం

కరైకుడి పరిశోధనా కేంద్రం రూపొందించిన సులభ ఉత్పత్తి విధానం

న్యూఢిల్లీ, అక్టో 18

ఫొటోగ్రఫీలోనూ, వెంట్రుకలకు రంగువేయడానికి అవసరమైన ముఖ్య రసాయనికం డయామినో ఫినాల్ సల్ఫేటును తేలికగానూ, తక్కువ నర్చుతోనూ ఉత్పత్తి చేసేపద్ధతి కరైకుడిలోని కేంద్ర విద్యుత్ రసాయనిక పరిశోధనా కేంద్రం వారు కనుగొన్నారు.

సాలీనా 15 వేల పౌనుల డయామినో ఫినాల్ సల్ఫేటును ఉత్పత్తిచేసే యంత్రం ద్వారా ఒకపౌను రు. 6.30 లకు తయారవుతుంది. ఇంత చవుకగా యితరత్రా యిది లభించదు. "అమిదోల్" అన్న వాణిజ్య నామముతో యిప్పుడు దిగుమతి చేసుకుంటున్న వస్తువు పౌనుఖరీదు 36 రూపాయలు. ఈకొత్తపద్ధతి వివరాలు భారత వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధనా మండలి మాసపత్రిక "రీసెర్చి అండ్ ఇండస్ట్రీ" అక్టోబరు సంచికలో ప్రకటించబడినాయి.

జనపకర్రలనుంచి న్యూస్‌ప్రింటు తయారీకి పనికివచ్చే గుజ్జుల తయారీని గురించి డెహ్రాడూన్ వన విజ్ఞాన పరిశోధనా సంస్థ రూపొందించిన పద్ధతి, హైద్రాబాదులోని ప్రాంతీయ పరిశోధనా కేంద్రం ఆముదంనుంచి కొత్త రకాల రెజిన్‌లు తయారుచేయడానికి కనుగొన్న పద్ధతి, మరికొన్ని విజ్ఞాన విశేషాలుకూడా ఆసంచికలో ప్రకటించారు.

కరీంనగర్ మెడికల్ అసోసియేషన్ ఎన్నికలు

హైద్రాబాద్, అక్టో 18

కరీంనగర్ జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌శాఖ వార్షిక సమావేశం గత వారము జరిగినపుడు యీ సంవత్సరమునకై అధ్యక్షులుగా డా॥ అహమ్మద్ హుసేన్, ఉపాధ్యక్షులుగా డా॥సి. హెచ్.కుఫర్ నాగిల్, కార్యదర్శిగా డా॥ జగన్ మోహన్ మరియు కోశాధికారిగా డా॥ప్రాంథం ఎన్నికైనారు. డా॥ కరణ్ ప్రసాద్ బి. కాంప్లెక్స్ లోపమును గురించిన చికిత్సలో తన అనుభవాలను వివరించారు. డా॥ అహమ్మద్ హుసేన్ జనపరి మానమునుండి చికిత్స చేయబడిన 17 అంత్ర ప్రతిష్టంభన కేసులను గురించి తెలిపారు.

హత్యచేయబడిన కానిస్టేబుల్‌కు లాంఛనాలతో అంత్యక్రియలు

రాయిపూరు, అక్టో 18

బియ్యం దొంగరవాణాచేసేవారిచే నిన్న చంపబడిన పోలీసు కానిస్టేబులుకు నేడు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిగినవి.

అతని కుటుంబానికి సత్వర ఆర్థిక సహాయం చేయబడుతుంది.

ప్రేలుడు ప్రమాదంలో ఒకని మరణం

హైద్రాబాద్, అక్టో 18

శ్రీకాకుళంజిల్లా పెక్కలిలోనిన్న టపాకాయలు తయారు చేస్తుండగా సంభవించిన ఒకప్రేలుడుప్రమాదంలో ఒక వ్యక్తి మరణించాడు. మరోవ్యక్తి గాయపడ్డాడు.

నగర వార్తలు

శ్రీమద్రామాయణ కల్పవృక్ష కావ్యపఠనోత్సవములు

బర్కత్‌పురాలోని ఆంధ్రయువతీ మండలి భవనంలో ఉస్మానియా ఆర్ట్సు అండ్ కామర్స్ కళాశాల తెలుగు సారస్వత సమితి అధ్వర్యాన కవిసమ్రాట్ శ్రీవిశ్వనాథ సత్యనారాయణగారు 22, 23 అక్టోబరు, శని ఆదివారములు తమ శ్రీమద్రామాయణ కల్పవృక్ష కావ్యపఠనం చేయుదురు. తమఇతర రచనలగూర్చి ప్రసంగించుదురు.

కార్యక్రమ వివరాలు ఇలా ఉన్నాయి: 22 వ తేదీ శనివారము సాయంకాలం 5.30 గం. లకు స్వాగతము: శ్రీలక్ష్మణమూర్తి. అధ్యక్షులు: గౌ. శ్రీయస్. వి. పి. పట్టాభిరామారావుగారు (ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖామాత్యులు), కావ్యపఠనము: శ్రీవిశ్వనాథ సత్యనారాయణగారు 23 వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు అధ్యక్షులు: శ్రీనాయని సుబ్బారావుగారు, ఉపన్యాసకులు: శ్రీవిశ్వనాథ సత్యనారాయణగారు, విషయము: నా ఇతర రచనలు, సాయంకాలము 5-30 గంటలకు అధ్యక్షులు ఆంధ్ర పితామహ పద్మభూషణ, శ్రీమాడపాటి హనుమంతరావుగారు (అధ్యక్షులు, ఆంధ్ర శాసన మండలి). కావ్యపఠనము: శ్రీవిశ్వనాథ సత్యనారాయణగారు.

పెన్షన్ల చెల్లింపు

1960 అక్టోబరు 19వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సెలవు ప్రకటించినందువల్ల, హైద్రాబాదులోని పెన్షన్ల చెల్లింపు కార్యాలయం పురుషుల విభాగంలో 1960అక్టోబరు 19న చెల్లించవలసివున్న పెన్షన్లు 1960 అక్టోబరు 21 న చెల్లింపబడగలవు. లోగడ ఈ తేదీన చెల్లింపులు జరుగనని ప్రకటించడమైనది. స్త్రీల విభాగంలో 1960 అక్టోబరు 19వ తేదీన చెల్లించవలసివున్న పెన్షన్లుకూడా 1960 అక్టోబరు 21వ తేదీననే చెల్లింపబడతాయి.

హెచ్. ఎస్. సి. బహుళార్థసాధక పరీక్షలు

1960 అక్టోబరు 24 వ తేదీ నుంచి జరుగనున్న తెలంగాణా ప్రాంతపు హయ్యర్ సెకండరీ సర్టిఫికెటు, బహుళార్థ సాధక పరీక్షలకు కూర్చుంటున్న అభ్యర్థుల తాలూకు హాల్ టిక్కెట్లు. వారుపంపిన స్వంత చిరునామాగల కవర్లలో పెట్టి నేరుగా పంపించబడినాయని సెకండరీ విద్యాబోర్డు కార్యదర్శి ప్రకటిస్తున్నారు. బహుళార్థ సాధక కోర్సు ప్రాక్టికల్ పరీక్షలు 1960 నవంబరు 23 నుంచి ఆరంభ మవుతాయి.

మోజంజాహీ మార్కెట్టు వసతులు

మేయరు వేదప్రకాశ్ దుసాజ్ యీవేళ మోజంజాహీ మార్కెట్టును సందర్శించిరి. ఇండియన్ ఫుడ్ ఇన్‌డస్ట్రీస్, ప్రసాద్ పబ్లిసిటీస్ ప్రతినిధి శ్రీ దాసు నరసింహారావు, విజయ పాన్ కంపెనీ తరపున శ్రీ గొట్టిముప్పల్లాణ్యం, రావి పిచ్చయ్య మార్కెట్టు విషయమై మెమొరాండము సమర్పించిరి. అందలి విషయములు ఓర్పుతో విని, మార్కెట్టు బాగోగులను, విచారించి తగు వసతులు కల్పించుట చేయుదమనిచెప్పిరి.

చార్మినారువద్ద రోడ్డు ప్రమాదం

చార్మినార్ వద్ద ఒక లారీతో ఒక రిక్షా డీకొన్న ప్రమాదములో రిక్షావాలా, అందులోని ప్రయాణికుడు గాయపడ్డారు. ఉస్మానియా దవాఖానాలో చేర్చబడిన ప్రయాణికునిస్థితి ఆందోళన కరంగా ఉన్నది.

"స్వాతంత్ర్యానంతరం పత్రికల పాత్ర" ఉర్దూ మజ్లిస్ ఆధ్వర్యమున

హిమాయత్‌నగరు నందలిఉర్దూ హాల్‌లో అక్టోబరు 30 న సాయంత్రం 5 గంటలకు జరిగే చర్చాగోష్ఠికి హోంమంత్రి శ్రీమందుముల నరసింగరావు అధ్యక్షత వహించెదరు. సమాచార పౌరసంబంధశాఖ డైరెక్టరుశ్రీనరేంద్ర లూథర్, శ్రీ పి. వి. రాజగోపాల్, (రీడర్), "సియాసత్" సంపాదకులు శ్రీఆబిద్ అలీఖాన్, శ్రీఅఖ్తర్ హుసేన్, శ్రీఅలంఖుంద్ మిరిఈగోష్ఠిలో పాల్గొనెదరు. ఇందు "స్వాతంత్ర్యానంతరం పత్రికల పాత్ర" అనునది చర్చనీయాంశం. ఈసందర్భమున ఉర్దూ వార్తా పత్రికల ప్రదర్శన గూడా ఏర్పాటు చేయబడును.

ఎరువుల సరఫరాలో అధికారుల జాప్యం

ఖమ్మం ఏజన్సీ ప్రాంతాల పర్యటనలో వ్యవసాయ మంత్రి శ్రీరామచంద్రారెడ్డికి వినతులు

వెంకటాపురం, అక్టో 18

మన్య ప్రాంత కరువు పరిస్థితుల పరిశీలనకుగాను వ్యవసాయ ఆహార శాఖామాత్యులు శ్రీ నూకల రామచంద్రారెడ్డి వారి వెంట వరంగల్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీమతి కనక రత్నమ్మ పరిషత్తు ఛైర్మన్ వెంకట్రామ నర్సయ్య తదితర అధికారులు యిటీవల వచ్చారు. మంత్రికి రామన్నగూడెంవద్ద వారి గౌరవార్థం స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి వాణీరమణారావు భద్రాచలం, నూగూరు తాలూకాల సంయుక్తరైతు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీరాజా రాఘవరాజు ఎర్రంరాజు, ప్రధాన కార్యదర్శి, శ్రీవై. వి. శివశాస్త్రి వెంకటాపురం తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ చింతల చెర్వు వెంకటాద్రి, కార్యదర్శి శ్రీ పాలకోటేటి సత్యనారాయణ, అసిస్టెంటు కలెక్టరు, భండార్కర్, జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీ పురుషోత్తమాచారి, సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ హరినారాయణ స్వాగత మిచ్చారు. పైరుపంటలు, గోదావరి లంకలు ఆయన సందర్శించారు.

రహదారి బంగళాలో పలువురు కాంగ్రెసు కార్యకర్తలను అధికారులను కలిసి మంత్రి మాట్లాడారు. తాలూకాలో ఎరువు పంపక విధానములో ఖమ్మంజిల్లాలో కలిసిన తరువాత ఏజన్సీ అధికారులు జరుపుచున్న అశ్రద్ధను కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సత్యనారాయణ శాసనసభ్యురాలు శ్రీమతి వాణి రమణారావులు తెలియ జెప్పారు.

అసిస్టెంటు కలెక్టరు జిల్లావ్యవసాయ శాఖాధికార్లు యీ తాలూకాలలో కరువుపనులు ప్రారంభించుటకు, చౌకదుకాణములు తెరచుటకు ఏర్పాట్లు చేసినామని తెలిపారు.

శ్రీరామచంద్రారెడ్డి ఎరువుల పంపకము సత్వరము జరుగునట్లు చూడగలనని రైతులకు హామీనిచ్చారు. అధికారులకు తక్షణము రైతుల అవసరముల తీర్చవలసినదిగా వుత్తర్వు లిచ్చారు. మంత్రి గౌరవార్థం శ్రీ రాఘవరాజు విందు చేశారు.

మరునాడు శ్రీ రామచంద్రారెడ్డి తాలూకా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు. శ్రీమతి వి. వాణి రమణారావు విజ్ఞప్తిపత్రం సమర్పించి యీ తాలూకాలో ఐ. ఎల్. టి. డి. కంపెనీ లేబరుకు సదుపాయము చాలినంతగా కలుగజేయుట లేదని వైద్యసౌకర్యములవిషయంలో భద్రాచలంలోనూ, తేగడలోనూ నామకంగా జరుపుతున్నారని అట్లాగే మన్య ప్రాంతంలో నిర్మించుతున్న రోడ్డు చింతూరు, మారేడుమిల్లివద్ద రోడ్డుపనివారలకు ఉచిత వైద్య సౌకర్యము లేక బాధపడుతున్నారని, పరిస్థితులబట్టి తగు సహాయం జరుగునట్లు చూడవలసిందిగా కోరారు.

భద్రాచలం నూగూరు రైతు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి. శివశాస్త్రిగారు విజ్ఞప్తిపత్రం సమర్పించి రెండుతాలూకాల వ్యవసాయ శాఖలు వేరువేరుగా ఖమ్మం కాకినాడలలోవుంటూ వున్నందున రైతులకు తక్షణంలోగాని తరువాత గాని ఎరువులపంపకంజరుగుటలేదని, నూగూరు తాలూకాకంటె భద్రాచలంతాలూకా ఎక్కువగాజాటంకుగురైందని, కరువు పనులు ప్రారంభించ వలసినది గాను, భద్రాచలం, నూగూరు, బూర్గంపాడు కొత్తగూడెం ఇల్లెందు తాలూకాలకు పర్యవేక్షించి ఏజన్సీ వ్యవసాయశాఖాధికారినినియమించిన అధికారోత్సవైకాకరైతు కష్టమునకు కొంత సహాయంజరుగగలదని, భద్రాచలంతాలూకాలో కూడా "బ్లాకులు" నిర్ణయించి "సీడు స్టోర్సు"లో ప్రతి సంవత్సరము ముందుగానే ఎరువులు, విత్తనములు, నిల్వచేయవలసినదిగానూ తెలిపిరి. పోచవరం గ్రామంవద్ద కోయభూములు సీడుపారంలో తీసుకొనకుండా చూడగలందులకు కోరారు.

వెంకటాపురం తాలూకా కాంగ్రెసు కార్యదర్శి మాట్లాడుతూ ఎరువుల పంపకం సొసైటీలకు యీ ఏజన్సీలో యివ్వవలసినదిగానూ, యింకా చౌక బియ్యం దుకాణములు చెర్ల, అశ్లాకులలో తెరవగలందులకూ కోరిరి.

మంత్రి ఈవిషయములు సావధానంగా విన్నారు. తమ ప్రసంగంలో "కాంగ్రెసు కార్యకర్తలు గ్రామాదులలో ఐకమత్యాన్ని పెంపొందించి ప్రజావసరములు తీర్చుటకు ముందుకు రావాలని, ప్రస్తుతం కాంగ్రెసునాయకులలో వున్న వర్గములు పల్లెగ్రామాదులకు పాకకమునుపు అధిష్ఠానవర్గం కలుగజేసుకుని పరిష్కారం చేయవలసినతరుణమని మనలో మనకు వున్న పొరపులు ప్రజానీకమునకు తీరని నష్టమేకాక ఇతర పార్టీలకు అవకాశమనీ కాన కార్యకర్తలు కలుషిత వాతావరణంకు దూరంగావుండి సహకరించి ప్రభుత్వాన్ని ముందుకు తీసుకునివెళ్ళుట అవసరంలని శ్రీ రామచంద్రారెడ్డి ఉద్బోధించారు.

ఖమ్మం ఏజన్సీ ప్రాంతంలో శ్రీ రామచంద్రారెడ్డి పర్యటన కావిస్తూ వాజీడునగరంలో జరిగిన బహిరంగ సభలోకూడా పాల్గొన్నారు.

సభకు శ్రీమతి వాణి రమణారావు అధ్యక్షతవహించినారు. మంత్రి తమ ప్రసంగంలో కొత్తగూడెం ఎరువులఫ్యాక్టరీవల్ల ఆంధ్రప్రదేశు మొత్తమునకు ఎరువుల కొరత తీరునని, చిన్నరకం ప్రాజక్టులు ఏజన్సీలో కట్టుటకు ఏర్పాటు చేయగలమని కరువుపనులు ఏజన్సీప్రజలకు అందుబాటులో వుండునట్లు చేయగలమని చెప్పారు. (ప్ర వి.)

తామర, గజ్జి, తదితర చర్మవ్యాధులకు శక్తివంతముగాపనిచేయు
రింగోజోన్
ఆయింట్‌మెంట్ లేక లోషను
RINGOZONE
RINGWORM OINTMENT LOTION
జోన్ కెమికల్ కంపెని, బొంబాయి-13

దీపావళి అభినందనలు
దీపావళి ఉత్సవ సందర్భమున నేటిరాత్రి 7 నుండి 10 గం॥ వరకు జరుగు పూజలకు మా షోరూమ్‌ను దర్శించ వలసినదిగా మిత్రులను, ఖాతాదారులను కోరుచున్నాము.
నీలకంఠం బాలకిష్టయ్య
బట్టలదుకాణము
సుల్తాన్‌బజార్, కోఠిగేటు ఎదుట, హైద్రాబాద్.
(A. A.)

మా ఖాతాదారులందరికి
దీపావళి శుభాకాంక్షలు!
నా పంటను రెండింతలు చేశానని ఈ వ్యవసాయదారుడు చెప్పుచున్నాడు!
రస్టన్‌కు వందనములు
అతని సలహా ననుసరించి గొప్ప పంట నుపండించండి!
RUSTON
HORIZONTAL OIL ENGINE
రిలయన్స్ ఇంజనీరింగ్ హౌస్ మిషనరీ మర్చంట్స్
అఫ్‌జల్‌గంజ్, హైద్రాబాద్. ఫోన్: 4862.
(A. A.)

నేడే చూడండి! నేడే చూడండి!
మహేశ్వరీ ప్రొడక్షన్స్ వారి
రమా సుందరి
తా॥ కృష్ణకుమారి, గిరిజ, కాంతారావు, రామకృష్ణ, రాజనాల, బాలకృష్ణ మొ॥
జమ్ ఉద్ రాజేశ్వర్
హైద్రాబాద్ సికింద్రాబాద్
శ్రీనివాస్ పిక్చర్ ప్యాలెస్- వరంగల్
నేడు 3 ఆటలు: 2-30, 6-0 మరియు 9-30 గం॥
19-10-60 నుండి 23-10-60 వరకు జమ్ఉద్ రాజేశ్వర్‌లలో మ్యాట్నీలు గలవు.
శ్రీ ఫిల్మ్స్ రిలీజ్.

Edited Printed and Published by N. Narothamt Reddy M. A. forthe GolkondaPublicationsLd) At the Golkonda Printing Press Hyderabad (A. P

రేపటి నుండి
ఎమ్. జి. ఆర్. పిక్చర్స్
అనగనగా ఒకరాజు
:- తారాగణం :-
రామ్‌చంద్రన్, భానుమతి, ఎస్. సరోజాదేవి.
సూర్ మహల్
అంబర్‌పేట.
(Nima)

మా ఖాతాదారులకు దీపావళి అభినందనలు!
దీపావళికి ధరలలో ప్రత్యేక తగ్గింపు
ఓరియంట్ కాగితము, వెట్టు కోట్టు, మడియా వైట్, సల్ వైట్ మరియు ఫారిన్ గ్రీన్ అండ్ బట్టర్ కాగితము నుండి అనేక సైజులలో తయారు చేయబడిన కాగితపు సంచులు గలవు.
బాంబే పేపర్ బ్యాగ్ కంపెని.
కమాల్ ఖాన్ దేవిడి, హైద్రాబాద్.
(A. A)

బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా
రెడ్‌హిల్స్, హైద్రాబాదు (ఆం, ప్ర)
బిల్డింగ్ అండ్ సివిల్ ఇంజనీరింగ్ కంట్రాక్టర్ల 5 వ అఖిల భారత సమావేశమున 27-10-1960 గురువారమున కేంద్ర ప్రభుత్వంయొక్క హౌసింగ్ అండ్ సప్లయి వర్క్సు మంత్రి శ్రీ కె. సి. రెడ్డిగారి చే ప్రారం